బోటు బోల్తా.. సురక్షితంగా బయటపడ్డ

## 9 మంది మత్స్యకారులు


2 లో


# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:27 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | మంగళవారం 22 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


కుప్పం ప్రజలతో

## నాది విడదీయలేని బంధం



రసాయన ఎరువులు వీడి ప్రకృతి సేద్యం వైపు మళ్లాలని రైతులకు పిలుపు

ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను ౦

తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం

స్వర్ణ కుప్పం బహిరంగ సభలో

లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన చంద్రబాబు

కరవు నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ

**కుప్పం:** కుప్పం నియోజకవర్గ ప్రజలతో తనది కుటుంబ అనుబంధమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఇంట్లో తనను కుటుంబసభ్యుడిలా చూస్తారని చెప్పారు. సొంత నియోజకవర్గ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం కుప్పంలో నిర్వహించిన 'స్వర్ణ కుప్పం' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "నారావారిపల్లె జన్మనిస్తే.. కుప్పం రాజకీయ జన్మనిచ్చింది. నా మనసుకు దగ్గరగా కుప్పం ప్రజలే ఉంటారు. కుప్పం ప్రజలు 40 ఏళ్లుగా వివరాలు2లో..

నీళ్లడిగిన రైతులను

## అరెస్ట్ చేస్తారా?

ఎండిపోతున్న పంటలకు నీళ్లివ్వాలని కోరిన రైతులను అరెస్ట్ చేశారన్న కేటీఆర్

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం

బీఆర్ఎస్ నేతలను అక్రమంగా నిర్బంధించారని ఆరోపణ

సీఎం రేవంత్ రెడ్డిది రాక్షస మనస్తత్వమంటూ తీవ్ర విమర్శ

అరెస్ట్ చేసిన వారిని విడుదల చేసి, నీళ్లు ఇవ్వాలని డిమాండ్



ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన రైతులను, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాల్సింది పోయి, బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారుఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, వందలాది మంది రైతులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ అరెస్టులకు పాల్పడుతున్నారని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస మనస్తత్వానికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు.జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకోవడానికి ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు ప్రయత్నించిన రైతులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతులు ప్రాజెక్టు వద్దకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీగా పోలీసులను మోహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలను, రైతులను వెంటనే విడుదల చేసి, జూరాల ఆయకట్టుకు తక్షణమే సాగునీరు అందించాలని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముగింపు దశకు చేరిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు 2026) చివరిదశకు చేరుకున్నాయి. ఏడో రోజు ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనంపై భక్తులకు మలయప్పస్వామి సూర్యానారాయణస్వామి అవతారంలో దర్శనం ఇవ్వనున్నారు. ఇవాళ రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీవారి దర్శనం భాగ్యం కలుగుతోందిగజ వాహన సేవభక్తి, సాంస్కృతిక వైభవం, గోవిందా గోవింద(నినాదాలతో పవిత్రమైన మాడవీధులు సజీవంగా మారడంతో దివ్య శోభతో అలంకరించబడిన శ్రీ మలయప్ప స్వామి, గంభీరమైన గజవాహనం నుండి భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో శ్రీవారి భక్తులు వివరాలు2లో..



## భీకర దాడి.. రష్యాపై 1600 డ్రోన్లు



మాస్కో: రష్యా- ఉక్రెయిన్ యుద్ధం భీకరంగా మారింది. తాజాగా ఉక్రెయిన్‌మాస్కో ప్రాంతంపై డ్రోన్ల వర్షం కురిపించింది. 2022లో క్రెమ్లిన్ ఉక్రెయిన్‌పై దాడిని ప్రారంభించినప్పటి నుండి మాస్కోపై జరిగిన అతిపెద్ద దాడి ఇదేనని, దాడిలో సుమారు 1,600 డ్రోన్లు పాల్గొన్నాయని, వాటిలో 450 డ్రోన్లు నేరుగా రాజధానిని లక్ష్యంగా చేసుకున్నాయని మాస్కో మేయర్ సెర్గీ సోబియానిన్‌తెలిపారు. ఈ డ్రోన్ల దాడుల్లో ఆయిల్ వివరాలు2లో..

మైసమ్మ అమ్మవారికి

## పట్టువస్త్రాల సమర్పణ

పిఠాపురం నియోజకవర్గంలో

పవన్ కల్యాణ్ పర్యటన

ఫక్రుద్దీన్ పాలెంలో

సుందరీకరించిన చెరువు ప్రారంభం

పిఠాపురంలో రూ. 6 కోట్లతో

11 చెరువుల ఆధునీకరణ

గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య

కేంద్రాలుగా మార్చే ప్రణాళిక

రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105

చెరువుల అభివృద్ధి


2 లో

## ట్యాంక్‌బండ్ వద్ద హైటెన్షన్

గణేశ్ నిమజ్జనంపై ఆంక్షలతో ట్యాంక్‌బండ్‌పై హైటెన్షన్

నిరసనకు దిగిన భాగ్యనగర్ ఉత్సవ సమితి, పోలీసుల మధ్య తోపులాట

హైకోర్టు ఆదేశాల మేరకే ఆంక్షలని అధికారుల స్పష్టీకరణ

సంప్రదాయాన్ని వీడేది లేదని, ట్యాంక్‌బండ్‌పైనే నిమజ్జనం చేస్తామని పట్టు

పీఓపీ విగ్రహాల కోసం కృత్రిమ కొలనులు ఏర్పాటు చేస్తున్న జీహెచ్ఎంసీ

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనం అంశం మరోసారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హుస్సేన్‌సాగర్‌లో ట్యాంక్ బండ్ వైపు విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదంటూ అధికారులు ఏర్పాటు చేసిన ఆంక్షలను వ్యతిరేకిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆందోళనకు దిగింది. ఈ క్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. దీంతో ట్యాంక్‌బండ్ పరిసరాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.

వివరాల్లోకి వెళితే..

ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉత్సవ సమితి ప్రతినిధులు అక్కడ బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జీహెచ్ఎంసీ



ఏర్పాటు చేసిన కొన్ని బారికేడ్లను తొలగించేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ తోపులాటలో కొందరు పోలీసులు కిందపడిపోయినట్లు సమాచారం. అప్రమత్తమైన ఉన్నతాధికారులు అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారమరోవైపు వివరాలు2లో..

పోఖ్రాన్ ఆంక్షల తర్వాత..

## భారత్‌పై అమెరికా టారిఫ్ వార్

రష్యా చమురు దిగుమతి చేసుకునే దేశాలపై అమెరికా కొత్త చట్టం

ఈ చట్టంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం

భారత్ నుంచి వచ్చే వస్తువులపై 100శాతం వరకు సుంకాలు విధించే అవకాశం

25 ఏళ్ల క్రితం నాటి పోఖ్రాన్ ఆంక్షల ౦

తరహా పరిస్థితులు పునరావృతం అవుతాయనే ఆందోళన

దేశ ఇంధన భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన భారత ప్రభుత్వం



**దిల్లీ:** భారత్-అమెరికా వ్యూహాత్మక, వాణిజ్య సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా నుంచి అధిక మొత్తంలో ముడి చమురు, సహజ వాయువు దిగుమతి చేసుకునే దేశాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలు కల్పించే బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారఈ చట్టం ప్రకారం నిబంధనలు పాటించని దేశాల నుంచి వచ్చే వస్తువులపై 100శాతం వరకు భారీ సుంకాలు (టారిఫ్‌లు) విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లభిస్తుంది. ఈ పరిణామం రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.దివంగత సెనేటర్ లిండ్సే గ్రాహం పేరు మీద "లిండ్సే ఒ. గ్రాహం సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026" పేరుతో ఈ చట్టాన్ని రూపొందించారు. అమెరికా సెనేట్, ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు డెమొక్రాట్లు, రిపబ్లికన్లు అనే తేడా లేకుండా ఉభయపక్షాల మద్దతు లభించింది.ఈ చట్టం అమల్లోకి వచ్చిన 30 రోజుల్లోగా రష్యా నుంచి ముడి చమురు లేదా గ్యాస్ కొనుగోలు చేస్తున్న మొదటి వివరాలు2లో..

## సాగుకు నీళ్లు.. తాగునీటికి కష్టాలా?

హైదరాబాద్: నీటి ప్రాజెక్టుల్లోకి ఒక్క చుక్క నీరు కూడా రావట్లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. సాగుకు నీరు వదిలేస్తే.. తాగు నీటి పరిస్థితి ఏంటి? అని మంత్రి ప్రశ్నించారు. జూరాల వద్ద ఎందుకు అదనంగా రిజర్వాయర్ నిర్మాణం ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం(ఖుశ్రీవంష్ట్రఖుతీఖుఎ ౯ాతీశీయవష్) నుంచి ఎర్రవల్లికి నీళ్లు వస్తున్నాయన్న మంత్రి జూపల్లి జూరాల వద్ద 21 టీఎంసీల గట్టు నిర్మిస్తామన్నారు.. ఒక్క టీఎంసీ గట్టు కూడా నిర్మించలేదని మండిపడ్డారుజూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి కారణం బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క రిజర్వాయర్ కూడా నిర్మించలేదని విమర్శించారు. ఆరోజు రిజర్వాయర్ నిర్మించి ఉంటే ఈనాడు ఇబ్బంది ఉండేది కాదన్నారు. జూరాల ఆయకట్టుకు నీటి ఎద్దడి ఉన్నది వాస్తవమని మంత్రి స్పష్టం చేశారు. ఎల్ నినో వల్ల ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రైతులకు చెప్పినట్లు మంత్రి గుర్తుచేశారు. నీటి విడుదల కోసం కర్ణాటక ప్రభుత్వంతో కూడా మాట్లాడుతున్నామని సూచించారు. కృష్ణా జలాలనుఏపీ ఎక్కువగా వివరాలు2లో..



## కుప్పం ప్రజలతో నాది విడదీయలేని బంధం

మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్యేగా ఎన్నుకుంటున్నారు. ఏ పని చేయాలన్నా కుప్పంలోనే ప్రారంభిస్తాను. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వసతులు, ప్రతి కుటుంబానికి ఇల్లు 'స్వర్ణ కుప్పం' లక్ష్యం. అభివృద్ధితోనే మోడల్ నియోజకవర్గంగా మారుతుంది. రాయలసీమను ఎడారి కావనివ్వొద్దని నీటి ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. శ్రీశైలం నుంచి కుప్పానికి 660 కి.మీ దూరానికి నీళ్లు తీసుకొచ్చాం. ఆచరణ సాధ్యం కాదనుకున్నవారు ఆశ్చర్యపోయేలా చేశాం. హెరిటేజ్ గ్రానైట్ స్టోన్ క్లస్టర్ ఏర్పాటుతో టూరిజాన్ని ఆకర్షిస్తాం. రూ.2.5 కోట్ల వ్యయంతో మార్కెట్‌యార్డును అభివృద్ధి చేస్తాం" అని సీఎం వివరించారు.

## ముగింపు దశకు చేరిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మొదటి పేజి తరువాయి

పాల్గొన్నారుతిరుమలలో తగ్గిన భక్తుల రద్దీఅటు తిరుమలతో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. తిరుమల( వెంకన్న దర్శనం కోసం 6 కంపార్టుమెంట్లలో భక్తులు వేచివున్నారు. టోకేన్ లేని భక్తుల సర్వదర్శనానికి 6 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు ప్రకటించారు. 72,019 మంది భక్తులు నిన్న శ్రీవారిని దర్శించుకోగా, 25,431 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. ఆదివారం నాడు శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.5 కోట్లు వచ్చినట్లు ఆలయ అధికారులు ప్రకటించారు.

## కోనసీమ జిల్లాలో మత్స్యకారుల బోటుకు ప్రమాదం

కోనసీమ జిల్లాలోని భైరవపాలెం మొగ వద్ద మత్స్యకారుల బోటు ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగిపోయింది.భైరవపాలెం గ్రామానికి చెందిన చింత శ్రీనుకు చెందిన బోటుపై తొమ్మిది మంది మత్స్యకారులు వేటకు వెళ్లారు. తెల్లవారుజామున సముద్రంలో గాలి వేగంగా వీయడంతో బోటు అదుపుతప్పి మునిగిపోయినట్లు సమాచారం.అదే సమయంలో సమీపంలో ఉన్న మరో బోటు సిబ్బంది స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. తొమ్మిది మంది మత్స్యకారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.దీంతో పెను ప్రమాదం తప్పింది.

## భీకర దాడి.. రష్యాపై 1600 డ్రోన్లు

మొదటి పేజి తరువాయి

రిఫైనరీలు, అపార్ట్‌మెంట్లు ధ్వంసమై భారీ నష్టం జరిగింది. ప్రస్తుతం ఉక్రెయిన్ దాడులకు సంబంధించిన చిత్రాలు, వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపుతున్నాయి.వాతావరణ నివేదికలు చూడండఅటు రష్యాదాడిలో నలుగురు మరణించినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. దేశంలో పార్లమెంటరీ ఎన్నికల చివరి రోజైన ఆదివారం నాడు మాస్కో, దాని పరిసర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్న ఉక్రెయిన్ వందలాది డ్రోన్లతో దాడి చేయడంపై ఆగ్రహించిన రష్యా కీవ్ (ఖఎఱజ) పై తమ దాడులను తీవ్రతరం చేస్తామని ప్రతిజ్ఞ చేసింది."రష్యాలోని పౌర లక్ష్యాలపై కీవ్ పాలకవర్గం జరిపిన దాడులకు ప్రతిస్పందనగా, కీవ్‌లోని సైనిక లక్ష్యాలపై రష్యా సైన్యం తన అత్యంత కచ్చితమైన దాడులను కొనసాగిస్తూ, మరింత తీవ్రతరం చేస్తుంది," అని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## సాగుకు నీళ్లు.. తాగునీటికి కష్టాలా?

మొదటి పేజి తరువాయి

వాడుకుంటుందని కేసీఆర్ అంటున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాలను ఏపీ ఎక్కువగా వాడుకుందని జూపల్లి ఆరోపించారు. ఇరిగేషన్ పై అవగాహన ఉండే కేటీఆర్మాట్లాడుతున్నారా? ఐదు మోటర్లు ఉంటే మూడే నడిపించారని ఆరోపించారు. రైతులకు 6 గంటలకు మించి కరెంట్ ఇవ్వట్లేదని మాట్లాడుతున్నారని, గతంలో లాగ్ బుక్ లు కూడా చూడనివ్వలేదని ఎద్దేవా చేశారు. డిసెంబర్ లో 19,542 మెగా వాట్ల విద్యుత్ వినియోగం జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో 15 వేల మెగా వాట్లే విద్యుత్ ఉపయోగించారని వివరించారు. విద్యుత్ సంస్థలపై రూ. లక్ష కోట్ల బకాయిలు ఉన్నాయని జూపల్లి లెక్కచెప్పారు.

## పోఖ్రాన్ ఆంక్షల తర్వాత.. భారత్‌పై అమెరికా టారిఫ్ వార్

మొదటి పేజి తరువాయి

ఐదు దేశాలలో ఒకటిగా ఉండి, తమ దిగుమతులను తగ్గించుకోని పక్షంలో ఆ దేశంపై సుంకాలు విధించేందుకు అధ్యక్షుడికి అధికారం ఉంటుందిగత కొన్నేళ్లుగా భారత్, రష్యా నుంచి చౌక ధరలకు లభించే ముడి చమురును భారీగా కొనుగోలు చేస్తోంది. కొన్ని నెలల్లో అయితే, భారత్ మొత్తం చమురు దిగుమతుల్లో సగానికి పైగా రష్యా నుంచే రావడం గమనార్హం. ఈ నేపథ్యంలో అమెరికా తాజా చట్టం భారత్‌ను నేరుగా లక్ష్యం చేసే ప్రమాదం ఉందిఈ పరిణామంపై భారత అధికారులు స్పందిస్తూ, దేశ ప్రజల ఇంధన భద్రతకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. మార్కెట్‌లో లభ్యత, అందుబాటు ధర, ఇతర పరిస్థితులను బట్టే చమురు కొనుగోళ్లపై నిర్ణయాలు ఉంటాయని తెలిపారు.అయితే, ఈ కొత్త చట్టం వల్ల ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం పడే అవకాశం ఉందని భారత విదేశాంగ శాఖ అభిప్రాయపడిందాదాపు 25 ఏళ్ల క్రితం 1998లో భారత్ నిర్వహించిన పోఖ్రాన్-×× అణు పరీక్షల అనంతరం అప్పటి అమెరికా ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. ఆ తర్వాత జార్జ్ డబ్ల్యూ. బుష్ హయాంలో ఆ ఆంక్షలను ఎత్తివేశారు. ఇప్పుడు మళ్లీ ఇన్నేళ్ల తర్వాత అమెరికా నుంచి ఇలాంటి కఠినమైన వాణిజ్యపరమైన చర్యల ముప్పు పొంచి ఉండటం వ్యూహాత్మక, వాణిజ్య వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కొత్త చట్టం ఇరు దేశాల మధ్య నెలకొన్న బలమైన భాగస్వామ్యానికి కొత్త పరీక్షగా నిలవనుంది.

# మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ



పిఠాపురం:ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫక్రుద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే బృహత్తర కార్యక్రమంలో భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు.గ్రామాల్లోని చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. ఫక్రుద్దీన్ పాలెంలోని మైసమ్మ చెరువును రాష్ట్రానికే ఒక మోడల్‌గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్, పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. చెరువు గట్టుపై కలియదిరుగుతూ, అక్కడి వృక్షాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారుఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు గట్టును బలోపేతం చేసి, పచ్చదనంతో నింపారు. ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్‌తో పాటు, జాతీయ భావాన్ని పెంపొందించేలా జెండా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేశారు. చెరువు పక్కనే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పార్కును పిల్లలతో కలిసి ప్రారంభించిన పవన్ కల్యాణ్, వారితో సరదాగా గడిపి చాక్లెట్లు పంచారురాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (గ్రావీఖ్) నిధులతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల సుందరీకరణ పనులు చేపట్టినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే రూ. 6 కోట్లతో 11 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, వీటికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా పరిధిలో అభివృద్ధి చేసిన 14 చెరువుల ఫొటో గ్యాలరీని తిలకించారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని చెరువుల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారుపర్యటనలో భాగంగా ఆయన గ్రామ సచివాలయాన్ని, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ద

# ట్యాంక్‌బండ్ వద్ద హైటెన్షన్

మొదటి పేజి తరువాయి

తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే పర్యావరణ పరిరక్షణ కోసం హుస్సేన్‌సాగర్‌లో, ముఖ్యంగా ట్యాంక్‌బండ్‌పై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాల నిమజ్జనాన్ని నియంత్రిస్తున్నట్లు జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులు స్పష్టం చేస్తున్నారుఇందులో భాగంగానే ట్యాంక్‌బండ్‌పై నుంచి విగ్రహాలను నేరుగా సాగర్‌లో వేయకుండా 10 అడుగుల రైలింగ్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ నిమజ్జనం నిషిద్ధమంటూ ఫ్లెక్సీలను కూడా పెట్టారుఅయితే, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో మట్టి, పర్యావరణ హిత విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను సిద్ధం చేస్తున్నారు. పీఓపీ విగ్రహాల కోసం ప్రత్యేకంగా కృత్రిమ కొలనులను (బేబీ పాండ్స్) ఏర్పాటు చేస్తున్నారు.అయినప్పటికీ ఈ ఏర్పాట్లను భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ట్యాంక్‌బండ్ అనేది సంప్రదాయ నిమజ్జన ప్రాంతమని, అక్కడే కార్యక్రమానికి అనుమతించాలని డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోతే తామే సొంతంగా క్రేన్లు తెచ్చి నిమజ్జనాలు చేస్తామని ఆదివారమే హెచ్చరించిందిమొత్తంమీద ఒకవైపు కోర్టు ఆదేశాలు, పర్యావరణ పరిరక్షణ నిబంధనలు, మరోవైపు సంప్రదాయం పేరుతో ఉత్సవ సమితి పట్టుదల మధ్య హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం అంశం మరోసారి వివాదాస్పదంగా మారింది. ఈ ప్రతిష్ఠంభన ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని నగరవాసుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

## విద్యార్థి మృతిపై వివాదం: క్షమాపణ చెప్పిన ఐఐటీ బాంబే

### డైరెక్టర్ రాజీనామా వార్తలను ఖండించిన సంస్థ
### కేసు దర్యాప్తును స్వీకరించిన ముంబై క్రైమ్ బ్రాంచ్



ఐఐటీ బాంబేలో బీటెక్ విద్యార్థి సాహిల్ రవీంద్ర వాకోడే మృతికి సంబంధించిన వివాదంలో సంస్థ యాజమాన్యం వెనక్కి తగ్గింది. ఈ ఘటనపై గతంలో తాము చేసిన ప్రకటనల పట్ల అధికారికంగా క్షమాపణలు కోరింది. గత శుక్రవారం సాహిల్ తన హాస్టల్ గదిలో విగతజీవిగా కనిపించిన సంగతి తెలిసిందే.పరీక్షలో మొబైల్ ఫోన్, చాట్‌జీపీటీ వినియోగిస్తూ పట్టుబడిన కొద్ది గంటలకే సాహిల్ మరణించడం తీవ్ర దుమారం రేపింది. ఇది సంస్థాగత వేధింపులేనని, కుల వివక్ష కారణంగానే తమ కుమారుడు మృతి చెందాడని సాహిల్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు వారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు కూడా నమోదు చేశారు. విద్యార్థి సంఘాలు ఆందోళనలతో ఐఐటీ ప్రాంగణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయిఈ పరిణామాల నేపథ్యంలో ఐఐటీ బాంబే 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. "సాహిల్ మృతికి ముందు చోటుచేసుకున్న సంఘటనలను దర్యాప్తు ద్వారా నిర్ధారించకుండానే వెల్లడించడం సరైంది కాదు. ఈ పరిస్థితులకు దారితీసిన కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. అంతకుముందు చేసిన ప్రకటనలోని వ్యాఖ్యలకు మేము క్షమాపణలు కోరుతున్నాం" అని పేర్కొంది.అదే సమయంలో, సంస్థ డైరెక్టర్ శిరీష్ కేదారే రాజీనామా చేశారంటూ వస్తున్న వార్తలను యాజమాన్యం ఖండించింది. ఆ ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేసింది. కాగా, పరీక్ష సమయంలో ఇన్విజిలేటర్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ సూర్యనారాయణ దూళ్లను డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ పదవి నుంచి తొలగించారుఈ కేసు దర్యాప్తును ముంబై క్రైమ్ బ్రాంచ్ చేపట్టింది. ఘటనా స్థలంలో ఎలాంటి ఆత్మహత్య లేఖ లభించలేదని, సాహిల్ ఫోన్‌లోని డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. అకడమిక్ కమిటీలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్‌తో పాటు పలు ఇతర అంశాలపై విద్యార్థి సంఘాలతో యాజమాన్యం చర్చలు జరుపుతోంది.

## కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ కొనసాగుతున్న భూసర్వే.. రంగంలోకి రెవెన్యూ అధికారులు

### ఆక్రమణలని తేలితే భూముల స్వాధీనానికి చర్యలు



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై రెవెన్యూ అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు. ఎర్రవల్లితో పాటు వెంకటాపూర్, వరదరాజుపూర్ సరిహద్దుల్లో ఉన్న భూములను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో నిలిచిన సర్వే.. సోమవారం ఉదయం తిరిగి ప్రారంభమైందిసర్వే నంబర్ 325 పరిధిలో ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మొత్తం 388 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూముల్లో ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? ప్రస్తుతం ఎవరి అధీనంలో ఉంది? ప్రైవేటు పట్టా భూములు ఎంతమేర ఉన్నాయి? అనే వివరాలను సేకరిస్తున్నారుఅసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సేవ్యానాయక్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, స్థానిక తహసీల్దార్లతో కూడిన ప్రత్యేక బృందాలు సర్వేలో పాల్గొంటున్నాయి. శాటిలైట్ మ్యాపింగ్, ఆధునిక సాంకేతికతతో పాటు పాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తూ భూముల హద్దులను నిర్ధారిస్తున్నారుసర్వే నంబర్ 325 పరిధిలో భూములు ఉన్న 100 మందికి పైగా రైతులకు ఇప్పటికే అధికారులు నోటీసులు ఇచ్చారు. పట్టాదార్ పాస్‌పుస్తకాలు, ఇతర యాజమాన్య పత్రాలతో సర్వే ప్రాంతానికి రావాలని సూచించారుఫామ్‌హౌస్ పరిసర భూముల కేటాయింపులు, ధరణి రికార్డుల్లో అక్రమాలపై ఇటీవల అసెంబ్లీలో చర్చ జరిగిన నేపథ్యంలో ఈ విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సర్వే పూర్తయ్యాక సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి అందజేయనున్నారు. ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములు ఆక్రమణకు గురైనట్లు తేలితే.. నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్న మాజీ మావోయిస్టులు



హైదరాబాద్:తెలంగాణ దశాబ్దాల సామాజిక, రాజకీయ ఆకాంక్షలకు, ఉద్యమ భావజాలానికి ప్రాతిపదికగా రాష్ట్ర రాజకీయ యవనికపై త్వరలోనే నూతన పార్టీ ఆవిర్భవించేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. దాదాపు ఐదు దశాబ్దాలుగా విప్లవోద్యమాల్లో చురుగ్గా పనిచేసి, తదనంతరం సామాన్య జీవితంలోకి అడుగుపెట్టిన మాజీ మావోయిస్టులే ప్రధాన చోదకశక్తిగా 'జన తెలంగాణ పార్టీ' రూపుదిద్దుకుంటోంది లంకా పాపిరెడ్డి (లచ్చన్న), అడ్వొకేట్ బల్ల రవీంద్రనాథ్, గురిజాల రవీందర్‌రావులతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యుదయవాదులు, పౌరహక్కుల ఉద్యమకారులు ఇందులో కీలక పాత్ర పోషించనున్నారు. అయితే, ఆపరేషన్ కగార్ అనంతర పరిణామాల్లో బయటకు వచ్చిన దేవ్‌జీ-సంగ్రామ్ లేదా సోనూ-ఆశన్న వర్గాలు ఈ పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావడం లేదని తెలుస్తోందిపార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానంలోకి అడుగుపెడుతున్న ఈ కొత్త పార్టీ, త్వరలో జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ... హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది. భారీ ప్రాజెక్టులు, జీడీపీ గణాంకాలే అభివృద్ధి కాదని, సామాన్యులకు ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, ప్రశ్నించే స్వేచ్ఛే అసలైన అభివృద్ధి ప్రామాణికాలని తమ విధానపత్రంలో పొందుపరచనున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలమైనా ప్రజా సమస్యలు తీరలేదన్న అభిప్రాయంతో ఉన్న ఈ బృందం, త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పార్టీ నమోదు కోసం అధికారికంగా దరఖాస్తు చేయనుంది.

## హైదరాబాద్, వైజాగ్‌లో నేటి బంగారం, వెండి ధరలు.. లక్షన్నర దాటిన తులం పసిడి!

హైదరాబాద్‌తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఈరోజు (సోమవారం) గరిష్ట స్థాయిల్లోనే కొనసాగుతున్నాయి. ప్రధాన నగరాలైన హైదరాబాద్, విశాఖపట్నంలలో పసిడి, వెండి ధరలు దాదాపు ఒకే విధంగా నమోదయ్యాయి. కొనుగోలుదారులు, పెట్టుబడిదారులకు మార్కెట్ ధోరణులను ప్రతిబింబిస్తూ ధరలు స్థిరంగా కదలాడుతున్నాయినేడు హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర సుమారు రూ. 1,42,000 నుంచి రూ. 1,42,840 మధ్య ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,54,500 నుంచి రూ. 1,55,830 వరకు పలుకుతోంది. మరోవైపు, కిలో వెండి ధర రూ. 2,40,700 నుంచి రూ. 2,54,900 శ్రేణిలో ట్రేడ్ అవుతోంది. విశాఖపట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయిమల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో గోల్డ్ ఫ్యూచర్స్ 10 గ్రాములకు రూ. 1,54,000 - రూ. 1,54,300 మధ్య స్వల్ప లాభాలతో ట్రేడ్ అవుతుండగా, వెండి ఫ్యూచర్స్ కిలోకు రూ. 2,41,000 - రూ. 2,42,000 వద్ద కదలాడుతున్నాయి. అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 4,360 డాలర్ల సమీపంలో కొనసాగుతోంది.ఈ ధరలు కేవలం సూచికలు మాత్రమేనని, నగల దుకాణాల్లో మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ మరియు ఇతర స్థానిక పన్నుల కారణంగా తుది ధరలో మార్పులు ఉంటాయని గమనించాలి. రోజువారీ మార్కెట్ పరిస్థితులను బట్టి ధరల్లో హెచ్చుతగ్గులు సంభవించే అవకాశం ఉన్నందున, కచ్చితమైన రేట్ల కోసం స్థానిక నగల వ్యాపారులను సంప్రదించడం ఉత్తమం.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం,సెప్టెంబర్,22, 2026
www.trinetnews.com

# బియ్యానికి రెక్కలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**

సాగర్ నీరందక అన్నదాత కంటతడి.. ఆయకట్టులో కేవలం 20 శాతమే సాగు!

ప్రాంతం / ప్రచురణ: యర్రగొండపాలెం, న్యూస్‌టుడే

ప్రధాన వనరు: ఉమ్మడి జిల్లాకు జీవనాడి అయిన నాగార్జునసాగర్ కుడికాలువ.

**వార్త యొక్క లోతైన విశ్లేషణ:**

నీటి తడి లేక నిరాశలో రైతులు: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాగార్జునసాగర్ కుడికాలువ కింద ఆశించిన స్థాయిలో సాగునీరు విడుదల కాకపోవడంతో, ఆయకట్టు రైతులు తీవ్ర నిరాశను ఎదుర్కొంటున్నారు. సాగు చేయాల్సిన భూముల్లో కేవలం 20 శాతం మాత్రమే సాగులోకి రావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారుతోంది.

?బోర్ల మోటార్లే దిక్కు: కాలువ నీరు నమ్ముకుంటే బతకలేమనే దుస్థితిలో రైతులు వెనుకడుగు వేయకుండా, ప్రత్యామ్నాయంగా బోర్ల కింద అప్పులు చేసి మరీ వరి సాగును నమ్ముకుంటున్నారు.

పచ్చని పొలాల వెనుక కన్నీటి వ్యథ: త్రిపురాంతకం మండలం విశ్వనాథపురంలో బోర్ల కింద పచ్చదనంతో కళకళలాడుతున్న వరి పొలాలు పైకి అందంగా కనిపిస్తున్నప్పటికీ, ఆ వెనుక



రైతుల కష్టం, అప్పుల ఊబి ఘోషిస్తున్నాయి.

ప్రభుత్వ స్పందన కరువు – ఆందోళనలో అన్నదాత: వర్షాభావ పరిస్థితులు ఒకవైపు, సాగర్ నీటి విడుదల లేక మరోవైపు పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయి తీరని నష్టాలు చవిచూడాల్సి వస్తోందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే స్పందించి సాగునీటి సమస్యను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో రైతాంగానికి తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# అక్టోబరు 1న కరువు మండలాల ప్రకటన.. అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:6**

ప్రధానాంశం: రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి అక్టోబరు 1న కరువు మండలాలను ప్రకటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

వార్త యొక్క లోతైన విశ్లేషణ మరియు క్షేత్రస్థాయి పరిశీలన:

వర్షాభావ పరిస్థితులు – రూమర్లు మరియు వదంతులు: రాష్ట్రంలో రుతుపవనాల తిరోగమనం, సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల కొన్ని ప్రాంతాలలో పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయనే ఆందోళనలతో సోషల్ మీడియాలో మరియు స్థానికంగా పలు రకాల వదంతులు, తప్పుడు అంచనాలు ప్రచారంలో ఉన్నాయి. అనధికారిక లెక్కలతో రైతులను ఆందోళనకు గురిచేసే వదంతులను అరికట్టేందుకు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణకు పూనుకుంది.

శాస్త్రీయ అంచనాలే ప్రాతిపదిక: కేవలం రాజకీయ విమర్శలు లేదా పుకార్లకు తావులేకుండా, వ్యవసాయ, ఉద్యాన పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో శాస్త్రీయ పద్ధతిలో పరిశీలించాలని సీఎం స్పష్టం చేశారు. ఏయే ప్రాంతాల్లో వర్షపాతం లోపించింది, భూగర్భ జలాలు ఎంతవరకు పడిపోయాయి అనే అంశాలపై పక్కా నివేదికలు తెప్పించుకుంటున్నారు.



కరువు మండలాల ప్రకటనపై స్పష్టత: ఏ ప్రాంతంలో నిజంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయో నిర్ధారించి, అక్టోబరు 1 నాటికి కరువు మండలాలను అధికారికంగా ప్రకటించడం ద్వారా అనవసరమైన ఊహాగానాలకు తెరదించాలని ప్రభుత్వం భావిస్తోంది. రైతులకు భరోసా – తక్షణ సహాయం: వదంతులను నమ్మి రైతాంయం కుంగిపోకుండా, కరువు మండలాల ప్రకటన ద్వారా ప్రభుత్వ పరంగా అందవలసిన ఇన్‌పుట్ సబ్సిడీలు, పంట నష్ట పరిహారం మరియు ఇతర సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుంది.

# విశాఖ బీచ్ రోడ్డులో జెన్-జెడ్ యువత ఆందోళన



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**

విశాఖపట్నం బీచ్ రోడ్డులో 'స్టాప్ వైజాగ్ డేటా సెంటర్' పేరుతో స్థానిక జెన్–జెడ్ యువత పెద్దఎత్తున నిరసన చేపట్టారు. నగరంలో ప్రతిపాదిత డేటా సెంటర్ ఏర్పాటు తమకు ఏమాత్రం ఇష్టం లేదని, అది తమ ప్రాంతానికి వద్దు అని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ నిరసన సందర్భంగా డేటా సెంటర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ యువత పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఈ శాంతియుత నిరసనను పోలీసులు బలవంతంగా అడ్డుకోవడంతో యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం (చంద్రబాబు సర్కార్) తమ గొంతును అణచివేసేందుకు, నిరసనలను బయటకు రానీయకుండా సోషల్ మీడియా ఖాతాలను కూడా బ్లాక్ చేసిందని యువత ఈ సందర్భంగా తీవ్ర ఆరోపణలు గుప్పించారు. విశాఖలో యువత చేపట్టిన ఈ ఆందోళన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఏపీలో తొలిసారిగా క్యాన్సర్ రోగులకు జన్యు పరీక్షలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**

ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగంలో మరో కీలక మైలురాయి త్వరలో ఆవిష్కృతం కానుంది. క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న రోగులకు మరింత మెరుగైన, ఆధునిక వైద్యం అందించే లక్ష్యంతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జీజీహెచ్) లోని నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో సరికొత్త అడుగు పడుతోంది. క్యాన్సర్ రోగుల కోసం రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రత్యేక జన్యు పరీక్షా ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ అత్యాధునిక ల్యాబ్‌ను ఎల్లుండి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారికంగా ప్రారంభించనున్నారు.

రాష్ట్ర చరిత్రలో క్యాన్సర్ రోగులకు జన్యు పరీక్షలు అందుబాటులోకి రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం. సాధారణంగా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, దాని తీవ్రతను అంచనా వేయడంలో జన్యుపరమైన అంశాలు అత్యంత కీలకం. ఈ ల్యాబ్ అందుబాటులోకి వస్తే రోగి శరీరంలోని క్యాన్సర్ కణాల జన్యువులను విశ్లేషించి, ఆ వ్యాధికి కారణమైన కారకాలను కచ్చితంగా గుర్తించడానికి వీలవుతుంది. దీని ద్వారా వైద్యులు రోగికి సరిగ్గా ఏ రకమైన కీమోథెరపీ లేదా టార్గెటెడ్ థెరపీ అవసరమో ముందే అంచనా వేసి అత్యంత సమర్థవంతమైన చికిత్స అందించడానికి మార్గం సుగమమవుతుంది.




ఇక భవిష్యత్తు ప్రణాళికల్లో భాగంగా, ఈ సేవలను మరింత విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే భవిష్యత్తులో అమరావతి క్వాంటం వ్యాలీలో మరింత విస్తృతమైన వసతులతో పూర్తి స్థాయి కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ జన్యు పరీక్షా ల్యాబ్ ప్రారంభం కావడం వల్ల క్యాన్సర్ నిర్ధారణలోనూ, రోగులకు అందించే అత్యాధునిక చికిత్సలోనూ వైద్య రంగానికి ఒక సరికొత్త దిశ లభించనుంది.

# రాయికల్ లో గణపతుల నిమజ్జనం పెద్ద చెరువులో చేయాలి, ముత్తడి ద్వారా చెరువులోకి గణపతులను తీసుకెళ్లాలి, భక్తుల విన్నపం



**-పట్టణములో గణపతులను 23,24,25 తేదీలలో నిమజ్జనకు పూర్తి ఏర్పాట్లు చేశామని మునిసిపాల్ చైర్మన్ కటకం రవీందర్**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**

రాయికల్ పట్టణ గణపతుల నిమజ్జనం నీళ్లు లేని కాడ గణపతులను నిమజ్జనం చేయడం సరికాదని మైతాపూర్ రోడ్డంపై నీళ్లు లేక విల విలాడుతున్న గణపతులు అని అది పట్టింపు లేని పాలకవర్గమని గణపతుల నిమజ్జనం అని విద్యావేత్తలు అంటున్నారు నేరుగా పెద్ద చెరువులోకి నిమజ్జనం చేయాలని భక్తులు కోరుతున్నారు హిందువుల మనోభావాలు దెబ్బ తీస్తున్నారని ఇది సరైన మార్గం కాదని భక్తులు హిందువాదులు అన్న పట్టించుకోవడం లేదని పలువూరు హిందూ భక్తులు ఆరోపిస్తున్నారు

మత్తడి కాడి నుండి నిమజ్జనంకు ఏర్పాటు చేయాలని భక్తులు అంటున్నరు ఇప్పటికైనా పెద్ద చెరువులో గణపతి నిమజ్జనం చేయాలని పలువురు హిందూ వాదులు ప్రజలు కోరుతూన్నారు

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భక్తి భావంతో ఉత్సాహంతో ఈనెల 23, 24, 25 తేదీలలో ముగించాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాయికల్ పట్టణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఈనెల 23,24, 25 తేదీలలో నిర్వహించడం జరుగుతున్నాయని దీనికి రాయికల్ మున్సిపల్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రజలకు యువజన సంఘాల సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే భారీ గణపతులకు నిమజ్జనం చేయడానికి క్రెన్ సౌకర్యం కల్పించడం జరిగిందని రవీందర్ తెలిపారు

# జగిత్యాల ప్రజావాణిలో పలు సమస్యలపై 57 వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం జగిత్యాల కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ**

జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత



సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం, 57 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.

ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, డిఆర్ఓ కె. వై ప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దాచేపల్లి భూములపై ఆర్టీఐ పిడుగు!

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**

మార్నింగ్ న్యూస్

దాచేపల్లి భూముల రికార్డుల గుట్టు రట్టు: ఆర్టీఐ దరఖాస్తుతో వెలుగులోకి సంచలన విషయాలు!

పల్నాడు జిల్లా (కంబైన్డ్ గుంటూరు జిల్లా పరిధిలోని) దాచేపల్లి మండలంలో భూముల రికార్డులకు సంబంధించి సమాచార హక్కు చట్టం (RTI) ద్వారా బయటపడిన వివరాలు స్థానికంగా సంచలనం సృష్టిస్తున్నాయి. ప్రభుత్వ భూముల రికార్డులు, డీకే పట్టాల కేటాయింపులు మరియు సర్వే నంబర్ల లెక్కలపై తలెత్తిన అనుమానాలపై పూర్తి స్థాయి విచారణ కోరుతూ వెలువడిన ముఖ్యాంశాల పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి: డాక్టర్ బండి సురేంద్ర బాబు దరఖాస్తు ఁ

**తహశీల్దార్ సమాధానం:**

దాచేపల్లి ప్రాంతంలోని భూ రికార్డుల అక్రమాలు మరియు అవకతవకలపై డాక్టర్ బండి సురేంద్ర బాబు స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి ఆర్టీఐ (RTI) దరఖాస్తు సమర్పించారు. దీనికి స్పందించిన దాచేపల్లి తహశీల్దార్ కార్యలయం అందించిన సమాధానం ఇప్పుడు భూ సేకరణ




మరియు కేటాయింపులపై పెద్ద చర్చకు దారితీసింది.

సర్వే నంబర్ 807/16 లో 268 ఎకరాల భారీ

**లెక్క తేడా:**

అధికారిక రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 807/16 పరిధిలో ఉన్న మొత్తం 268 ఎకరాల భూమిలెక్కపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ భారీ విస్తీర్ణానికి సంబంధించిన అసలు లబ్ధిదారులుఎవరు,ఎవరికి ఎంత కేటాయించారనే దానిపై స్పష్టత కొరవడింది.

**పాత రికార్డులు వర్సెస్ ప్రస్తుత డీకే పట్టాలు:**

గతంలో ఉన్న అసలైన పాత ప్రభుత్వ రికార్డులలో ఈ భూమి స్పష్టంగా "ప్రభుత్వ భూమి"గా నమోదై ఉంది. అయితే, అదే ప్రభుత్వ భూమిలో డీకే పట్టాలు ఎలా పుట్టాయనే కోణంలో ఇప్పుడు పెద్ద ఎత్తున విచారణ డిమాండ్ వ్యక్తమవుతోంది. అసలు ఎలాంటి నిబంధనల ప్రకారం అర్హులైన పేదలకు ఇవ్వాల్సిన డీకే పట్టాలు ఇక్కడ ఆ భూమిలో సృష్టించబడ్డాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

**భూ రికార్డుల్లో సంచలన మార్పులు:**

ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల పరం చేసేందుకు రికార్డులను ఏ విధంగా తారుమారు చేశారనే అంశంపై ఆర్టీఐ ద్వారా దొరికిన పత్రాలు రెవెన్యూ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. పాత రికార్డులను మార్చి కొత్తగా ఎంట్రీలు చేసిన తీరుపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపితే మరిన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# పెట్రోల్ బంకుల్లో యూపీఐ చెల్లింపులపై భారీ షాక్.. రూ. 200 దాటితే కేవలం 'క్యాష్' మాత్రమే! కేంద్రానికి తేల్చిచెప్తున్న డీలర్లు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**

పూర్తి వార్తా కథనం:రాష్ట్రంలోని పెట్రోల్ బంకుల్లో డిజిటల్ లావాదేవీలకు సంబంధించి తలెత్తిన తాజా పరిణామాలు వాహనదారులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పెట్రోల్ బంకుల్లో యూపీఐ (UPI) ద్వారా నిర్వహించే డిజిటల్ చెల్లింపులపై విధించతలపెట్టిన అదనపు ఛార్జీలు మరియు నిబంధనల అంశం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రూ. 200 మించిన లావాదేవీలపై పడుతున్న ఆర్థిక భారం కారణంగా, పెట్రోలియం డీలర్లు అత్యంత కఠినమైన నిర్ణయాల వైపు అడుగులు వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

డీలర్ల ఆవేదన – లాభాల కంటే భారమే ఎక్కువ: సాధారణంగా లీటరు పెట్రోల్, డీజిల్ విక్రయాలపై డీలర్లకు వచ్చే కమిషన్ లేదా మార్జిన్ అత్యంత నామమాత్రంగా ఉంటుంది. ఈ తరుణంలో రూ. 200 దాటిన ప్రతి యూపీఐ చెల్లింపునకు సంబంధించి మర్చంట్ డిస్కౌంట్ రేట్ (MDR) లేదా బ్యాంక్ ఛార్జీల రూపంలో తమపై మోయలేని భారం పడుతోందని డీలర్లు వాపోతున్నారు. రోజువారీ నిర్వహణ వ్యత్యాసాలు,




విద్యుత్ బిల్లులు, సిబ్బంది జీతాలు పోను.. డిజిటల్ లావాదేవీలకు చెల్లించే కమిషన్లు తమ వ్యాపారాన్ని కోలుకోలేని దెబ్బతీస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రూ. 200 దాటితే డిజిటల్ బంద్.. నగదు రూపంలోనే చెల్లింపులు:

ఈ పరిస్థితుల నేపథ్యంలో డీలర్లు ఒక కీలక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. రూ. 200 దాటిన ఏ లావాదేవీకైనా ఆన్‌లైన్ లేదా యూపీఐ స్కానర్లను అనుమతించే ప్రసక్తే లేదని, ఇకపై రూ. 200 దాటితే కేవలం 'క్యాష్' (నగదు) రూపంలోనే నగదు చెల్లించాలని స్పష్టం చేస్తున్నారు. ఈ నిబంధన అమలైతే ప్రయాణికులు, ద్విచక్ర మరియు నాలుగు చక్రాల వాహనదారులు బంకుల వద్ద తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది సామాన్య ప్రజలు చిల్లర నగదు వెంట ఉంచుకోకుండా పూర్తిగా ఫోన్‌పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్‌లపైనే ఆధారపడుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్: ఈ పరిణామాల పట్ల వాహనదారులు, రవాణా రంగ కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ ఇండియా వైపు దేశం అడుగులు వేస్తున్న తరుణంలో, పెట్రోల్ బంకుల వద్ద మళ్లీ నగదు లావాదేవీల నిబంధన అమలకి వస్తే సామాన్యులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని పేర్కొంటున్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం మరియు బ్యాంకింగ్ రంగాలు స్పందించి, యూపీఐ ఛార్జీల భారాన్ని తగ్గించేలా లేదా పూర్తిగా మినహాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని డీలర్లు స్పష్టం చేస్తున్నారు. లేనిపక్షంలో అక్టోబర్ మధ్యనాటికి రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో డిజిటల్ సేవలు నిలిచిపోయి, కేవలం క్యాష్ పద్ధతే ప్రధాన మార్గంగా మళ్లే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

# వీరాపూర్ 4, 6వ వార్డుల సమస్యలు పరిష్కరించాలి.ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థుల వినతి.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని 4వ, 6వ వార్డుల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా వార్డుల గ్రామస్థులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. 4వ వార్డులో సుమారు 45 మంది ఓటర్లు నివసిస్తున్న ప్రాంతంలో గత 15 సంవత్సరాలుగా పలు మౌలిక వసతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని గ్రామస్థులు తెలిపారు

ముఖ్యంగా సోమ ధర్మయ్య ఇంటి నుంచి జవ్వాజి శ్రీనివాస్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మించడంతో పాటు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరారు. వర్షాకాలంలో డ్రైనేజీ లేక నీరు ఇళ్ల పరిసరాల్లో నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ మురికి నీరు ఆగడం వల్ల విష జ్వరాలు ప్రబలుతున్నాయని వారు పేర్కొన్నారు

అదేవిధంగా 6వ వార్డులోని ఆరోవాడ మహేంద్ర



నగర్ కాలనీలో మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రధాన రహదారి నుంచి కాలనీలోని ఇళ్ల వరకు సరైన డ్రైనేజీ లేక వర్షపు నీరు, మురుగునీరు నిలిచిపోతున్నాయని తెలిపారు. రెండు వార్డుల్లోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్



సౌకర్యం వంటి మౌలిక వసతుల పనులను త్వరితగతిన చేపట్టేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో చెదల శంకర్, జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, కనికరపు స్వామి, నీలి మల్లయ్య, సోమ రాములు, సోమ బుచ్చన్న, సోమ వరలక్ష్మి, సోమ రాజు, సోమ నవ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం,సెప్టెంబర్,22, 2026
www.trinetnews.com

## బిజెపి పదవులకు ఆరుగురు మహిళా నేతల రాజీనామాలు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షుడు మరియు పార్టీ జిల్లా ఇంచార్జిల వ్యవహార శైలిపై తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. వారి పనితీరును, వైఖరిని నిరసిస్తూ ఆరుగురు మహిళా నేతలు తమ పదవులకు రాజీనామాలు సమర్పించారు. పార్టీ అధిష్టాన వర్గం తక్షణమే స్పందించి ఈ అంతర్గత వ్యవహారాలను మరియు సమస్యలను సరిదిద్దాలని వారు డిమాండ్ చేశారు.
ఈ వివాదం సద్దుమణిగే వరకు బిజెపి నిర్వహించే అన్ని అధికారిక కార్యకలాపాలకు, కార్యక్రమాలకు దూరంగా ఉంటామని వారు స్పష్టం చేశారు. తాము కేవలం పార్టీ పదవులకే రాజీనామా చేస్తున్నాము తప్ప, పార్టీని మాత్రం వీడిపోవడం లేదని వారు ఒక పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు. పార్టీ పట్ల తమకు పూర్తి అంకితభావం ఉందని, కేవలం నాయకత్వ శైలిని సరిదిద్దాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహిళా నేతలు వెల్లడించారు.

## రాయికల్లో కొండా లక్ష్మన్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన- -పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశయ్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి పురస్కరించుకొని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, దాసరి గంగాధర్, సామల్ల సతీష్,ఆడేపు రాజీవ్, దాసరి శ్రీనివాస్,ప్రవీణ్,మారుతి, భాస్కర్, లక్ష్మీనారాయణ, రాజేష్, సాయి, కొక్కుల రంజిత్ తో పాటు కుల పెద్దలు సంఘ సభ్యులు పద్మశాలి కుల బంధువులు హాజరయ్యారు

## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం.. స్థానిక ఎన్నికల్లో ప్రతి చోటా వైయస్సార్‌సీపీ పోటీ చేయాలి: మాజీ మంత్రి విడదల రజిని



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
సమావేశ నేపథ్యం మరియు ప్రాంగణం: నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో మాజీ మంత్రి శ్రీమతి విడదల రజిని గారి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం అత్యంత వైభవంగా మరియు ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించబడింది.
సమావేశ ముఖ్య ఉద్దేశాలు మరియు లక్ష్యాలు: రాబోయే కాలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సర్వసన్నద్ధం చేయడం, గ్రామస్థాయి నుండి పార్టీ కేడర్‌ను మరింత పటిష్టం చేయడం మరియు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ సమావేశం కొనసాగింది.
కార్యకర్తలకు భరోసా మరియు ధైర్యం: ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని గారు మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టకాలంలోనూ ఎలాంటి భయాలకు లోనుకాకుండా ప్రాణప్రదంగా, అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్క నాయకుడికి మరియు కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.
స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగి, ప్రతి నియోజకవర్గంలోనూ, ప్రతీ చోటా వైయస్సార్‌సీపీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ శాప్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత – సీబీఐ విచారణ డిమాండ్‌తో భగ్గుమన్న రాజకీయ వాతావరణం


ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
ఘటన నేపథ్యం మరియు ప్రధాన డిమాండ్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యా రంగాన్ని, నిరుద్యోగ యువతను తీవ్రంగా కుదిపేస్తున్న డీఎస్సీ-2025 ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు మరియు అవకతవకలపై అత్యున్నత స్థాయి స్పష్టత కోసమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగింది. ఈ నియామకాలపై సమగ్రమైన దర్యాప్తును కేంద్రీయ దర్యాప్తు సంస్థ (సీబీఐ) చేత జరిపించాలంటూ ఆ పార్టీ తీవ్రస్థాయిలో పట్టుబట్టింది. ఇందులో భాగంగానే విజయవాడలోని శాప్ కార్యాలయం ముందు భారీ నిరసన ధర్నా చేపట్టేందుకు సర్వసన్నద్ధమైంది.
పోలీసుల ఆంక్షలు మరియు నోటీసుల జారీ: ప్రభుత్వ మరియు అధికారిక నిబంధనలకు విరుద్ధంగా తలపెట్టిన ఈ ఆందోళన కార్యక్రమాలకు, శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని స్థానిక పోలీసులు ఎలాంటి అనుమతులు మంజూరు చేయడానికి నిరాకరించారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా ప్రముఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్ని నాని అలాగే దేవినేని అవినాష్‌లకు పోలీసులు అధికారికంగా నోటీసులు జారీ చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.
భారీ పోలీసు బలగాల మోహరింపు – ఉద్రిక్త పరిస్థితులు:



ఆందోళనకారులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉందన్న ముందస్తు నిఘా వర్గాల హెచ్చరికల మేరకు, విజయవాడ నగరంలోని శాప్ కార్యాలయం చుట్టుపక్కల ఉన్న మూడు ప్రధాన మార్గాల్లోనూ, నగరంలోకి ప్రవేశించే అన్ని ముఖ్యమైన కూడళ్లలోనూ రాష్ట్ర యంత్రాంగం మరియు పోలీసులు భారీ ఎత్తున బలగాలను మోహరించారు. ప్రతి వాహనాన్ని, ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ నగరంలో ఎక్కడికక్కడ తీవ్రమైన ఉద్రిక్త వాతావరణం నెలకొనేలా పరిస్థితులు తలపడ్డాయి.

## కెనడాలో ఘోర విమాన ప్రమాదం.. శిక్షణ సమయంలో ఇద్దరు భారతీయ విద్యార్థులు మృతి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
ప్రమాద నేపథ్యం మరియు వివరాలు: విదేశాలలో ఉన్నత విద్య మరియు నైపుణ్య శిక్షణ కోసం వెళ్లిన ప్రదేశంలో పెను విషాదం చోటుచేసుకుంది. కెనడా దేశంలో విమాన శిక్షణ (ఫ్లయింగ్ ట్రైనింగ్) పొందుతున్న సమయంలో ఊహించని విధంగా జరిగిన ఘోర ప్రమాదంలో ఇద్దరు భారతీయ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.
**మృతుల స్వస్థలాలు మరియు గుర్తింపు**: ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. వారిలో ఒకరు తమిళనాడు రాష్ట్రానికి చెందిన మనోజ్ శివకుమార్ కాగా, మరొకరు పుదుచ్చేరి ప్రాంతానికి చెందిన శ్రీశరన్ తిరుజ్ఞానసంబంధంగా అధికారులు నిర్ధారించారు.
భారత రాయబార కార్యాలయం స్పందన: విదేశీ గడ్డపై జరిగిన ఈ హృదయ విదారక ఘటనపై కెనడాలోని వాంకోవర్ నగరంలో ఉన్న భారత కౌన్సులేట్ స్పందించింది. ఈ విషాద




వార్తను అధికారికంగా ధృవీకరిస్తూ, మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సోషల్ మీడియా వేదిక ద్వారా కౌన్సులేట్ వెల్లడించి తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది.

## ఏపీ స్థానిక ఎన్నికల్లో పైచేయి ఎవరిది?

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వాతావరణ వేడెక్కుతోంది, ఎందుకంటే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం పూర్తిగా సిద్ధమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు రెండు దశల ప్రణాళికను రూపొందించి ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా తొలి దశలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వంటి పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనుండగా, రెండో దశలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తుల వంటి గ్రామీణ సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.
ఈసారి జరిగే స్థానిక ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే, మేయర్ మరియు జెడ్పీ ఛైర్మన్



పదవులకు నేరుగా ప్రత్యక్ష ఎన్నికలు జరగనుండటంతో రాజకీయ వర్గాల్లోనూ, ప్రజల్లోనూ సర్వత్ర ఆసక్తి నెలకొంది. మరోవైపు, ఈ ఎన్నికలను అధికార కూటమి మరియు ప్రతిపక్ష పార్టీలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. క్షేత్రస్థాయిలో తమ పట్టు నిరూపించుకోవడానికి అన్ని ప్రధాన పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ముఖ్యంగా ఈ ఎన్నికలను వైఎస్సార్‌సీపీ అత్యంత గట్టిగా తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లోనూ పూర్తిస్థాయిలో పోటీ చేసి విజయం సాధించి తీరాలని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులను, నేతలను ఆదేశించారు. అదే సమయంలో అధికార కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, వ్యూహాలపై అంతర్గతంగా చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ స్థానిక పోరులో ఏ పార్టీ పైచేయి సాధిస్తుందనేది ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారింది

## ఏండపెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దివంగత సింహాచలం జగన్ కుటుంబానికి 21.36 లక్షల ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం, ఎండపల్లి మండలం గొల్లకోట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు దివంగత సింహాచలం జగన్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మరియు నియోజకవర్గ నాయకులు కొండంత అండగా నిలిచారు.
ఇటీవల అకాల మరనిశీచిన జగన్ గారి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికంగా ఆదుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం తరపున రూ. 10 లక్షలు, ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు మరియు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సేకరించిన రూ. 11,36,000లతో కలిపి మొత్తం రూ. 21,36,000/- ఆర్థిక సాయాన్ని శనివారం వారి



కుటుంబ సభ్యులకు అందజేశారు.
మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జగన్ నివాసానికి వెళ్ళి, వారి కుటుంబానికి ఈ చెక్కును అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ...
"పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలోపేతానికి సింహాచలం జగన్ చేసిన సేవలు ఎనలేనివి. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటు. జగన్ పార్టీకి అందించిన సేవలను గుర్తుంచుకొని, వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం. బిఆర్ఎస్ పార్టీ జగన్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్.. భారీగా పెరిగిన స్టైఫండ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
ప్రభుత్వ కీలక నిర్ణయం: వైద్య విద్యను అభ్యసిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న జూనియర్ డాక్టర్ల సంక్షేమం మరియు అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్‌ను గణనీయంగా పెంచుతూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ?విభాగాల వారీగా పెంపుదల వివరాలు: ఈ తాజా ఉత్తర్వుల ప్రకారం వైద్య విద్యలోని వివిధ విభాగాలకు స్టైఫండ్‌ను కేటాయించారు. ఎంబీబీఎస్ (వీదీదూ) మరియు బీడీఎస్ (దీణూ) విద్యార్థులకు 10 శాతం మేర,




పీజీ (గ్రా+) విద్యార్థులకు 5 శాతం మేర, అలాగే సూపర్ స్పెషాలిటీ విద్యార్థులకు 3.5 శాతం చొప్పున స్టైఫండ్‌ను పెంచడం జరిగింది.
ప్రభుత్వంపై పడుతున్న అదనపు ఆర్థిక భారం: ఈ విధంగా జూనియర్ డాక్టర్ల స్టైఫండ్ పెంపుదల ప్రక్రియ ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతి నెలా మరియు వార్షికంగా అదనంగా రూ.34.08 కోట్ల ఆర్థిక భారం పడనుందని అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.
నెలవారీ పెంపు మరియు అమలు తేదీ: ప్రత్యేకించి ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు సంబంధించి 2026 జనవరి 1వ తేదీ (1.1.2026) నుండి వారి నెలవారీ స్టైఫండ్‌ను రూ.28,497 లకు పెంచి చెల్లించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ నిర్ణయంతో వైద్య విద్యార్థుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## మేడిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ రోడ్డు అధ్వానా స్థితిలోఉందని వెంటనే సిసి రోడ్డు నిర్మించాలని.. మేడిపల్లి ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతి పత్రం లో జగిత్యాల జిల్లా ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు ఆడేపు రాజమౌళి మేడిపల్లి ప్రధాన కార్యదర్శి ఆశీర్వాద్ ఆరోపాణ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాల చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నది ఆక్కడికి వెళ్లి వచ్చేవారు విద్యార్థులు తల్లిదండ్రులు మరియు సిబ్బంది దూర భారంతో పాటుగా గుంతలతో కూడిన బురదల రోడ్లు ఇక్కడికి వచ్చి వెళ్లే వారందరినీ తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూన్నరని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి మండల ప్రధాన కార్యదర్శి ఎం ఆశీర్వాద్ ఆరోపించారు




ఈ రోడ్లను మరమ్మత్తులు త్వరగా చేపట్టడంతో పాటుగా వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణం చేసినట్లయితేశాశ్వతంగాపరిష్కారందొరుకుతుంద ని త్వరగా అందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని కావున తగు చర్యలు సత్వరమే తీసుకోగలరని కోరుతున్నాములేనియెడలవిద్యార్థులచే ఉద్యమిస్తామని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఆశీర్వాద్ ఒక ప్రకటనలో తెలిపారు

## కల్వకుర్తి వేప చెట్టు గణేషుడిని దర్శించుకున్న సి.డబ్ల్యూ.సి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
కల్వకుర్తి పట్టణంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన వేప చెట్టు గణేష్ (నింబ వినాయకుడు) స్వామి వారిని(సి.డబ్ల్యూ.సి)ప్రత్యేక ఆహ్వానితులు,కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి సోమవారంనాడు దర్శించుకున్నారు. మండపానికి చేరుకున్నఆయనకుఆలయనిర్వాహకులు,అర్చకుల ం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు.
ఈ సందర్భంగా చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరిపై ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని,ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు నిండాలని స్వామి వారిని ప్రార్థించాను. నియోజకవర్గ సంక్షేమం, ప్రగతి కోసం భగవంతుని ఆశీస్సులతో నిరంతరం కృషి చేస్తాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు



మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం,సెప్టెంబర్,22, 2026
www.trinetnews.com

# హిందీ భాష ఉపాధి అవకాశాలకు నిలయం - డా. పవన్ కుమార్ పాండే

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21::
గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, భైంసా, జిల్లా నిర్మల్ లో హిందీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం హిందీ దివస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకలకు హిందీ విభాగాధిపతి డా. పవన్ కుమార్ పాండే హాజరై మాట్లాడుతూ... హిందీ కేవలం ఒక భాష మాత్రమే కాదని, దేశ ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపే అనుసంధాన భాష అని అన్నారు. హిందీ భాష జాతీయ సమైక్యతను పెంపొందించడంలో, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, నేటికీ దేశ సమగ్రతను కాపాడటంలో, భారతీయ సంస్కృతి-సంప్రదాయాలను పరిరక్షించడంలో విశేష పాత్ర పోషిస్తోందని వివరించారు.

విభిన్న మాతృభాషలు మాట్లాడే ప్రజల మధ్య అనుసంధాన వారధిగా హిందీ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో హిందీ భాష ద్వారా విద్య, ఉద్యోగ, మీడియా, అనువాదం, సినిమా, పరిశోధన వంటి అనేక రంగాల్లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని డా. పవన్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి హిందీని ఇష్టపడి నేర్చుకోవాలని, దేశవ్యాప్తంగా విద్యా రంగంలో హిందీని మరింత విస్తృతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉందని





ఆయన సూచించారు.

కార్యక్రమం డా. జె. ఓంప్రకాష్ పటేల్ సూత్రసంచలనంలో వందేమాతరం గీతంతో ప్రారంభమైంది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు భక్తి కవులు కబీర్, తులసీదాస్, రహీం తదితర కవుల దోహాలను రాగయుక్తంగా ఆలపిస్తూ వాటి భావాలను వివరించి ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా అధ్యాపకులు ప్రసంగిస్తూ... డా. భీమ్‌రావు "కృత్రిమ మేధస్సు (ఏఐ ) యుగంలో హిందీ ప్రాధాన్యత", ఇర్ఫాన్ "హిందీ భాషలోని మాధుర్యం", తెలుగు సహాయ ఆచార్యులు ఆరే రాజు "తెలుగుహిందీ భాషల మధ్య ఉన్న అంతర సంబంధం", డా. యు. రవి కుమార్ "హిందీ భాష ద్వారా కలిగే ఆనందం", డా. కె. రఘునాథ్ "ప్రపంచ స్థాయిలో హిందీ భాష స్థితి" అనే అంశాలపై స్పష్టంగా ప్రసంగించి విద్యార్థుల్లో హిందీ భాషపై మక్కువను పెంచారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ కర్రొల్ల బుచ్చయ్య మాట్లాడుతూ హిందీ భాష ద్వారా లభించే వివిధ ఉపాధి అవకాశాలను వివరించారు. హిందీ చదివిన వారికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, బ్యాంకుల్లో, రైల్వే శాఖలో ప్రత్యేక అవకాశాలు ఉంటాయని తెలిపారు.

అనంతరం హిందీ దివస్ ను పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

కార్యక్రమ ముగింపులో డా. శంకర్ హిందీ భాషలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మిత్ర సేన గణనాథుడిని దర్శించుకొని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు చేసిన చొప్పదండి మాజీ ఎం ఎల్ ఏ సుంకే రవిశంకర్..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
లికొడిమ్యాల మండలం లోని పూడూరు గ్రామానికి చెందిన మిత్ర సేన వారి విఘ్నేశ్వరున్నిచొప్పదండి మాజీశాసనసభ్యులు సుంకె రవిశంకర్‌దర్శించుకొని నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు... అనంతరంఅన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు..



వారి వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు ఒల్లాల లింగా గౌడ్, ఏగుర్ల తిరుపతి,గరిగంటి మల్లేశం, నాయకులు ఈ దూరి అబ్రహం, బండపల్లి అంజన్ కుమార్, మిట్టపల్లి అనిల్ కుమార్, నిర్వాహకులు ఒల్లాల జలంధర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు..

# ప్రజావాణిలో ఫిర్యాదుదారుల సమస్యలు విన్న ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
ఫిర్యాదులపై తక్షణ స్పందన.. చట్టపరంగా పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు

నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ప్రజలు తెలిపిన సమస్యలను క్షుణ్ణంగా విన్న ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. ఫిర్యాదులను చట్టపరంగా పరిశీలించి, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి, దాని పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి పూర్తి స్థాయిలో సహకరించాలని సూచించారు.

ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు శాఖ దృష్టికి తీసుకువచ్చేలా ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ పేర్కొన్నారు

# గుల్లకోట ధూప దీప నైవేద్యా సింహాచలం జగన్ అర్చకుడి కుటుంబానికి రూ.1.08 లక్షల ఆర్థిక సాయం

## -జగిత్యాల జిల్లా, రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సమాఖ్య సంక్షేమ సంఘం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం గుల్లకోట గ్రామానికి చెందిన ధూపదీప నైవేద్య అర్చకుడు సింహాచలం జగన్ అకాల మరణంతో ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడకుండా ధూపదీప నైవేద్య అర్చక సమాఖ్య సంక్షేమ సంఘం అండగా నిలిచింది.

జగిత్యాల జిల్లా, రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సమాఖ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగన్ కుటుంబానికి రూ. 1,08,720 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అర్చక సంఘం ప్రతినిధులు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కష్టసుఖాల్లో అండగా ఉంటామని భరోసా కల్పించారు.

కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ధూపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ ఎన్. మహేంద్రాచార్య, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు ఓరుగంటి మాధవాచార్యులు, గ్రామ పురోహితులు ఆరుట్ల రంగాచార్యులు, ఇతర అర్చకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి: జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు.





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్‌లో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జన శోభాయాత్ర దగ్గరుండి పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,ఐపీస్







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21
ముధోల్ పట్టణంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్ర సోమవారం భక్తిశ్రద్ధలు, ఉత్సాహం మధ్య ప్రశాంతంగా ముగిసింది. పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు తరలివచ్చిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ ముధోల్‌లో శోభాయాత్ర జరుగుతున్న ప్రాంతాలను స్వయంగా పరిశీలిస్తూ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. శోభాయాత్ర మార్గంలో పోలీసు సిబ్బంది విధులు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.నిమజ్జన ఘాట్‌తో పాటు ప్రధాన కూడళ్లు, శోభాయాత్ర మార్గంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ పోలీసులు విధులు నిర్వహించారు.ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి నిబంధనలు పాటించడంతో శోభాయాత్ర సజావుగా కొనసాగింది. నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండాప్రశాంతంగా పూర్తయింది. నిమజ్జన బందోబస్తులో విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ముధోల్ ప్రజలకు, గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీస్ , , భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీస్ నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన సర్పంచులు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
లోకేశ్వరం మండలంలోని బిలోలి, కాండ్లి గ్రామలలో అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు చేరువ చేసేలా సోమవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ.ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ టీ. నివేదిత రాజశేఖర్‌రావు, కాండ్లి సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వయంగా కొత్త కార్డులను అందజేసి అభినందించారు. అనంతరం సర్పంచ్‌లు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందడంలో రేషన్ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నూతన కార్డుల ద్వారా ఇకపై సకాలంలో నిత్యావసర సరుకులు అందుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కదారి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి బి. ప్రత్యూష, జీపీ ఓ మహేందర్, రేషన్ డీలర్ నర్సింగ్‌రావు, గ్రామ పెద్దలు, విడిసి సభ్యులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మనుషుల్లో కరువైన మానవత్వం. మూగజీవాలు చూపిన గొప్పతనం.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
ఆలూరుఈరోజుల్లో మనిషి ఆపదలో ఉంటే చూస్తూ వెళ్లిపోయే రోజులు వచ్చాయి. పక్కవాడు కింద పడితే లేపేవాడే లేడు, ఫోటోలు, వీడియోలు తీసుకుని సోషల్ మీడియాలో పెట్టడమే మానవత్వం అయిపోయింది.

కానీ అరికెర గ్రామం లో ఏం జరిగిందో చూడండి.

ఒక పసి మేక పిల్ల పెద్ద గడ్డి మోపు కింద ఇరుక్కుపోయింది. బయటకు రాలేక అరుస్తూ, కొట్టుకుంటోంది. ఆ అరుపు విన్న మరో రెండు పెద్ద మేకలు పరుగున వచ్చాయి.

ఒక మేక ఆ పిల్లను నోటితో లాగుతూ ధైర్యం చెబుతుంటే, ఇంకో పెద్ద మేక ఆ భారీ గడ్డి మోపును తన కొమ్ములతో, తలతో నెట్టి ఆ పిల్లను కాపాడేందుకు ప్రాణానికి తెగించి ప్రయత్నం చేసింది.అయినా లాభం లేకపోవడంతో ఆ అరుపులు విని ఒక గాడిద వచ్చింది. అది కూడా తన బలంతో ఆ గడ్డి మోపును నెట్టింది. ఆ తర్వాత ఒక కుక్క వచ్చి, ఆ పిల్లను నోటితో పట్టుకుని బయటకు లాగింది.చివరకు అందరి ప్రయత్నంతో ఆ పసి మేక పిల్ల ప్రాణాలతో బయటపడింది. మాటలు రాని మూగజీవాలకు ఉన్న జాలి, కరుణ, ఐక్యత మన మనుషుల్లో ఈరోజుల్లో కరువైపోయింది. కులం, మతం, జాతి చూడని ఆ మూగజీవాల ముందు, అన్నీ ఉండి మానవత్వం మరిచిన మనిషి చాలా చిన్నవాడు.

ఈ సంఘటన మనందరికీ ఒక గుణపాఠం కావాలి. ఆపదలో ఉన్నవాడికి సహాయం చేయడం మనిషిగా మన ధర్మం అని తెలుసుకొని ఆపదలో ఉన్న వారిని కాపాడడమే మన మానవత్వం అని గుర్తుంచుకోవాలి.



# శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి హోమం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో గణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు.



వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి హోమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ఏడాది మరింత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు బచ్చు సతీష్, బచ్చు వెంకన్న, సముద్రాల అరవింద్, పొట్టుముత్తు వెంకటేష్, పోలిశెట్టి మహేష్, ఉప్పల శ్రీను, నోముల మహేష్, కర్నాటి గురునాథం, రవీందర్, కుక్కడపు సంతోష్, అక్కి నాగరాజు, బచ్చు విశ్వనాథ్, పామిడి శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న డాక్టర్ షేక్ మహబూబ్ వలి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:
ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద, ఒంగోలు నగరంలో కౌశిక్, మౌలాబీ కుటుంబానికి న్యాయం చేయాలని చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు వివిధ



ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆలూరు మర్రి స్వామి మఠం కాలనీ ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
ఆలూరులోని మర్రి స్వామి మఠం కాలనీ ప్రజలు తమ కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకువచ్చారు.
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తెలుసుకున్న వైకుంఠం జ్యోతి వెంటనే విద్యుత్ శాఖకు సంబంధించిన అధికారులతో మాట్లాడి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆమె చొరవతో అధికారులు స్పందించి కేవలం గంట వ్యవధిలోనే విద్యుత్ స్తంభాల సమస్యకు పరిష్కారం చూపించారు.ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపిన వైకుంఠం జ్యోతి కి మర్రి స్వామి మఠం కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎంతోమంది నాయకులు ఆలూరు ను పరిపాలన చేసిన మర్రి స్వామి మఠం కాలనీ ప్రజల సమస్యలను పట్టించుకోలేదు. ఆ కాలనీవాసులు సమస్యలతో విసిగివేసారి ఎన్నోసార్లు అధికారులకు అర్జీల రూపంలో సమస్యలను తెలిపిన ఎవరూ పట్టించుకోలేదు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి కి మర్రి స్వామి మఠం కాలనీవాసులు తమ సమస్యలను తెలపడంతో వెంటనే స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించిన అందులకు ఆ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మా సమస్యలు పరిష్కరించిన టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి శివప్రసాద్ కు అండగా ఉంటామని రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా మేము ముందుకు నడుస్తామని ఆ కాలనీవాసులు





తెలియజేశారు..

# తొట్టెల వేడుకల్లో పాల్గొన్న

**-రమావత్ రవీంద్ర కుమార్ నాయక్**
**-కేతావత్ భీల్యా నాయక్**
**-నేనావత్ కిషన్ నాయక్**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
చింతపల్లి మండల మాజీ జడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి గారి మనుమడు సౌమ్య-అనిల్ రెడ్డి కుమారుడి తోట్టెల వెడుక హైదరాబాద్ నాగోల్ పిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో జరుగగా అట్టి కార్యక్రమంలో పాల్గొని



చిన్నారిని ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, కేతావత్ బీల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్, ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కుసుకుంట్ల ప్రభాకర్,పైళ్ళ శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్ - పూడూరు రహదారిపై గుంతల భయం: వాహనదారుల నరకయాతన!





**- ఓ ఆర్ ఆర్ సమీపంలో చెరువులను తలపిస్తున్న రోడ్లు..**
**- పట్టించుకోని అధికారులు, రోజూ పెరుగుతున్న ప్రమాదాలు.**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
మేడ్చల్ పట్టణ పరిధిలోని మునీరాబాద్ గ్రామం, పూడూరు నుండి అయ్యప్ప స్వామి దేవాలయానికి, ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వానంగా తయారైంది. రోడ్డంతా భారీ గుంతలు ఏర్పడి చెరువులను తలపిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో మోకాళ్ల లోతు నీరు నిలిచిపోవడంతో రహదారిపై ఏముందో తెలియక ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. నిత్యం స్థానికులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు ప్రయాణించే ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి గుంతలను పూడ్చాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం.. స్థానిక ఎన్నికల్లో ప్రతి చోటా వైఎస్సార్‌సీపీ పోటీ చేయాలి: మాజీ మంత్రి విడదల రజిని

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టకాలంలోనూ అంకితభావంతో పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ ఎప్పటికీ అండగా ఉంటుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో పార్టీ అభ్యర్థులు పోటీ చేసేలా శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
"ప్రతి చోటా పోటీ చేయాలి.. రాజీ అనే మాటకు తావుండకూడదు. కార్యకర్తలకు ఎక్కడైనా ఇబ్బంది వస్తే నేను స్వయంగా అక్కడికి వచ్చి అండగా నిలబడతాను" అని విడదల రజిని స్పష్టం చేశారు.
నియోజకవర్గంలో పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడకుండా ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిపై పోరాడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.
జగనన్న 2.0 పాలనలో కార్యకర్తలదే కీలక పాత్ర ఉంటుందని విడదల రజిని గారు పేర్కొన్నారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్త సేవలను గుర్తించి, వారికి తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించే విధంగా ముందుకు సాగుతామని తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.అనంతరం పార్టీలో వివిధ హోదాల్లో నియమితులైన నాయకులు, కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ ఐడీ



కార్డులను పంపిణీ చేశారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి గారు, నాదెండ్ల మండల నాయకులు, గ్రామాల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో నియమితులైన నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిందలేయడం.. పారిపోవడం, బురదజల్లడం.. ముఖం చాటేయడం జగన్ కు అలవాటే: ప్రత్తిపాటి



**- డీఎస్సీ క్రీడా కోటా అభ్యర్థులు తమ నిజాయితీని నిరూపిస్తాం..రమ్మంటే, భయంతో జగన్ వారిపైకి రౌడీషీటర్లను ఉసిగొల్పాడు : ప్రత్తిపాటి**
**- 2019లో ప్రజలు అనర్హుడిని ముఖ్యమంత్రిని చేసి అనర్థాలు కొని తెచ్చుకున్నారు : ప్రత్తిపాటి**
**- మెగా డీఎస్సీ 2025కి ఎంపికైన వారంతా అర్హులు..సమర్థులే : ప్రత్తిపాటి.**
**- జగన్ ఎన్ని అభాండాలు వేసినా లోకేశ్ ఛరిష్మాను తగ్గించలేడు. ఆయన సమర్థతకు సరితూగలేడు : ప్రత్తిపాటి.**
**- అర్థంపర్థం లేని ఆరోపణలతో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ..రాష్ట్రంలో ఉద్రిక్తతలు రేపాలన్నదే జగన్ కుయుక్తి :ప్రత్తిపాటి**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
" ప్రజాస్వామ్యంలో నిరాధార ఆరోణలు..నిందలకు ప్రాధాన్యత ఉండదని, అవి ఎప్పటికీ ప్రజలకు చేరువ కావనే వాస్తవాన్ని జగన్ గ్రహించాలి. డీఎస్సీ అక్రమాలంటూ పదేపదే ప్రభుత్వంపై నిందలేస్తున్న జగన్.. వైసీపీనేతలు, మెగా డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థుల ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారు. రాజకీయాల్లో ప్రతిసారి తన విశ్వసనీయతను తానే ప్రశ్నార్థకంగా మార్చుకోవడంలో జగన్ ఎప్పుడూ పైచేయి సాధిస్తూనే ఉన్నాడు. తన ప్రభుత్వంలో మంజూరైన స్పోర్ట్స్ సర్టిఫికెట్లను తానే తప్పుపట్టడం ద్వారా జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నాడు. మంత్రి లోకేశ్ ను ఏదో రకంగా ప్రజల్లో అప్రతిష్ఠ పాలు చేయాలన్న దురాలోచనతోనే జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నాడని ప్రజలకు పూర్తిగా అర్థమైంది.
మద్యం కుంభకోణమనే విషవృక్ష తల్లివేరు జగన్.. అధికారులు, నాయకులు పిల్లవేర్లు. కూకటివేళ్లతో సహా జగన్ అవినీతిని పెకిలిస్తేనే కల్తీమద్యం మృతులకు ఆత్మశాంతి.. వారి కుటుంబాలకు నిజమైన సంతోషం కలుగుతాయి రూ.3,500 మద్యం స్కామ్ కింగ్ పిన్, లేని డీఎస్సీ అక్రమాలపై ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తూండటం విచారకరం. తన ఐదేళ్ల అక్రమార్జన, అవినీతి వ్యవహారాల లోగుట్లు ఒక్కొక్కటిగా బయట పడుతున్న తరుణంలో, వాటిపై ప్రజల్లో చర్చ జరగకూడదనే జగన్ డీఎస్సీ క్రీడా కోటా అంశాన్ని తెరపైకి తెచ్చి, కష్టపడి ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల్ని రోడ్డుకీడుస్తున్నాడు. అభ్యర్థులు బహిరంగంగా రోడ్లపైకి వచ్చి తమ నిజాయితీని నిరూపిస్తాం.. తమను తప్పుపట్టిన వారు బయటకు రావాలంటుంటే జగన్ ముఖం చాటేశాడు. అది చాలదన్నట్టు వైసీపీ గూండాలు, రౌడీ మూకల్ని ఉన్నతులైన ఉపాధ్యాయుల పైకి పంపి ఉన్మాద చర్యలకు పాల్పడ్డాడు.
నిన్నటివరకు డీఎస్సీ అభ్యర్థులపై నిందలేసిన జగన్, నేడు వారిపై గూండాగిరి చేయించడం ఆయనలోని భయాన్ని అభద్రతాభావాన్ని బహిర్గతం చేసింది. గతంలో కర్నూలు, విజయవాడలో డీఎస్సీ ఉపాధ్యాయులు గొంతెత్తగానే... జగన్, వైసీపీ నేతలు తోకముడిచారు. నేడు డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు ఆధారాలతో సహా నిలదీస్తుంటే.. వారిపైకి రౌడీషీటర్లను ఉసిగొల్పి, జగన్ ముఖం చాటేశాడు. వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన క్రీడా సర్టిఫికెట్లను జగనే తప్పుపట్టడం ..ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. నిందలేయడం.. పారిపోవడం, బురద జల్లడం... జారుకోవడం జగన్ కు అలవాటుగా మారింది.. 2019లో ప్రజలు అనర్హుడిని ముఖ్యమంత్రిని చేసి అనర్థాలు కొని తెచ్చుకున్నారు. కానీ మెగా డీఎస్సీ 2025కి ఎంపికైన వారంతా అర్హులు..సమర్థులే. ఈ సత్యాన్ని గ్రహించనంత కాలం, జగన్ ప్రజల దృష్టిలో రాజకీయ అసమర్థుడిగానే మిగిలిపోతాడు. జగన్ ఎన్ని అభాండాలు వేసినా, ఆరోపణలు చేసినా లోకేశ్ ఛరిష్మాను తగ్గించలేడు. ఆయన పనితీరు, సమర్థతకు ఏ మాత్రం సరితూగలేడు. అర్థం పర్థం లేని ఆరోపణలతో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ..రాష్ట్రంలో ఉద్రిక్తతలు రేపాలన్నదే జగన్ కుయుక్తి." అని ప్రత్తిపాటి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# కల్వకుర్తిలో బోరు మోటర్ దొంగల అరెస్టు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
కల్వకుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతుల వ్యవసాయ పొలాల వద్ద రాత్రి వేళల్లో బోరు మోటార్లను దొంగిలించి అదేవిధంగా ఈరోజు గత నెల రోజులుగా కల్వకుర్తి, ఊరుకొండ చుట్టుప్రక్కల ప్రాంతాలలో రైతుల వ్యవసాయ పొలాల వద్ద కేబుల్ వైర్లు దొంగతనం చేస్తున్న నేపాల్ కు చెందిన కృష్ణ దామి అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఒక మోటర్ ను మరియు దాదాపు 500 మీటర్ల కేబుల్ వైర్ ను స్వాధీనపరచుకొని కల్వకుర్తి పోలీసులు దొంగను అరెస్ట్ చేసి డిమాండ్ కు తరలించారు.



# స్మార్ట్ రేషన్ కార్డు లు పంపిణి చేసిన గాజర గ్రామ సర్పంచ్:-శ్రీ. పులిగిల్ల శ్రీపతి రావు గారు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
వంగూరు మండలంలోని గాజర గ్రామములో గల స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాజర గ్రామ గౌరవ సర్పంచ్ శ్రీ. పులిగిల్ల శ్రీపతి రావు గారు లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డు లు పంపిణి చేసారు.
ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేషన్ కార్డు లు అందిస్తుందని, కార్డు లు, వాటర్ ప్రూఫ్ తో పాటు పలు భద్రత ఫిచర్లు, క్యూ ఆర్ కోడ్ లో ఉంటాయని ఆయన తెలిపారు.
కార్యక్రమం లో గాజర గ్రామ పంచాయతీ ఉపా సర్పంచ్ శ్రీమతి కోట్ల.సునీతమ్మ -కొండల్ యాదవ్ గారు, గ్రామ వార్డ్ సభ్యులు శ్రీ. కటికర్ల ఆంజనేయులు గారు, శ్రీ. చింతకుంట్ల.సైదులు గారు,శ్రీమతి. పిల్లి చామంతి నారాయణ గారు,శ్రీమతి చింతకుంట్ల.లలిత నిరంజన్ గారు, గాజర గ్రామ డీలర్ శ్రీ. సహోధర్ సెట్ గారు,గ్రామ పెద్దలు శ్రీ. సునేమోని వెంకటయ్య గారు గాజర గ్రామ కార్యదర్శి శ్రీ. రాజు సార్ గారు, ఊా శ్రీమతి.భారతి మేడమ్ గారు,RWS A.E సార్ గారు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేశుని మండపం వద్ద ప్రత్యేక పూజలు.

**- మహా అన్నదానం...**
**- ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
కోరుట్ల పట్టణ భీముని దుబ్బా ప్రాంతంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణనాథుని దర్శించుకుని గణపతి హోమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్లతో కలిసి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ చేపట్టారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ గణనాథుని కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# తొట్టెల వేడుకల్లో పాల్గొన్న గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చింతపల్లి మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి గారి మనవడి తొట్టెల వేడుకలు హైదరాబాద్ నాగోల్‌లోని 'పిఎంఆర్ కన్వెన్షన్'లో ఘనంగా జరిగాయి.
ఈ కార్యక్రమంలో గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అందే కార్ అశోక్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.
ఈ వేడుకల్లో కాశగోని యాదయ్య, అంకం శ్రీనివాస్, ఆకుతోట నరసింహ, దొంతోగోని జంగయ్య, కట్కూరి నారాయణ గౌడ్, బాధపెల్లి వెంకటయ్య, పోలేపల్లి నరేష్, బొడ్డు మధుసూదన్, ఐలవోని రాజీవ్, గడ్డం శేఖర్ గౌడ్, గనగోని అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పొలగోని రాములమ్మ మృతి బాధాకరం

**- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21**
:చింతపల్లి మండలం, తీదేడు: తీదేడు గ్రామానికి చెందిన పొలగోని రాములమ్మ మృతి చెందడం ఎంతో బాధాకరమని తీదేడు గ్రామ ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ అన్నారు. రాములమ్మ మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా రాములమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, రాములమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో ధరణిపతి రమణారావు, బొడ్డు



ఆంజనేయులు, కలగోని రాజుగౌడ్, శ్రీను దాసరి, రాసిక హరీష్, నేలపట్ల అనిల్, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం - హాలియా ఆధ్వర్యంలో డా౹౹ కొండ లక్ష్మణ్ బాపుజి వర్ధంతి కార్యక్రమం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
హాలియా మున్సిపాలిటీ పరిధిలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు డా౹౹ కుకుడాల ఆంజనేయులు గారి ఆధ్వర్యం లో శ్రీ కొండ లక్ష్మణ్ బాపుజి వర్ధంతి కార్యక్రమన్నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల ద్వార విద్యార్థులకు అందించాలని ప్రభుత్వనికి సూచన చేయడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు డా౹౹ కుకుడాల ఆంజనేయులు , కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నమాని సుధాకర్, గౌరవ సలదారులు కొంగరి రమణయ్య , కొంగరి రవి, యువజన సంఘం అధ్యక్షుడు గద్దె నాగరాజు, గుజ్జరి నవీన్, కార్యక్రమంలో పాల్గొన్న వారు మూషీనీ యాదగిరి, అయిటిపాముల హరి బాబు, రాము, గడ్డం కృష్ణయ్య, నామిని ఆనంద్, పలువురు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను తీర్చిన రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలోని గత వారం రోజుల నుండి హైస్కూల్ ఎదురుగా ఉన్న గ్రామానికి వచ్చే బోర్ మోటార్ రిపేర్ కి వచ్చిందని తెలుసుకొని మెకానిక్ తో మాట్లాడగా పాత మోటర్ ఇక నడవదు అని చెప్పగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గమనించి ఎంత ఖర్చు అయినా పర్వాలేదు అని కొత్త బోర్ మోటర్ తెప్పించి సోమవారం రోజు బోరుబావిలో దించి గ్రామానికి తాగునీటి ఇబ్బందులు లేకుండా యధావిధిగా గ్రామానికి నీళ్లు వచ్చే విధంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,సెక్రటరీ రవీందర్,వాటర్ మెన్ కిష్టయ్య,గ్రామ యువ నాయకులు మహేష్,రొయ్యల రమేష్,కటికెల శ్రీకాంత్,మెకానిక్ సుక్క రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తొట్టెల వేడుకల్లో సందడి చేసిన బీఆర్ఎస్ చింతపల్లి మాజీ ఎస్టి సెల్ అధ్యక్షులు కేతావత్ శ్రీను నాయక్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:

హైదరాబాద్ నాగోల్: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చింతపల్లి మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు కంకణాల ప్రవీణ్ వెంకట్ రెడ్డి మనవడి తొట్టెల వేడుకలు హైదరాబాద్‌లోని నాగోల్ పిఎంఆర్ కన్వెన్షన్‌లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకుల సమక్షంలో సందడిగా జరిగాయి. ఈ శుభ వేడుకకు బీఆర్ఎస్ చింతపల్లి మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కేతావత్ శ్రీను నాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిన్నారి భవిష్యత్తు ఆనందమయంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తండాల నాయకులు వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారిలో దైరపూరి తండా సర్పంచ్ వంకుడోత్ అనిత దాసు నాయక్, రొటీగడ్డ



తండా సర్పంచ్ నేనావత్ రాజు నాయక్, ధైర్యపురి తండా మాజీ సర్పంచ్ వంకుడోత్ బాల్సింగ్ నాయక్, ప్రశాంతపురి తండా మాజీ ఉప సర్పంచ్ ఇస్లావత్ పరమేష్ నాయక్, వంకుడోత్ దాసు నాయక్, బాణావత్ ప్రవీణ్ నాయక్, అనంతుల నర్సింహా గౌడ్, అనంతుల మల్లేష్ గౌడ్, అనంతుల శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పొలగోని రాములమ్మ మృతి బాధాకరం



- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన పొలగోని రాములమ్మ మృతి చెందడం ఎంతో బాధాకరమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. రాములమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

రాములమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా రెండో ఏడాది గణపతి లడ్డూ కైవసం రూ.2,00,116కు లడ్డూను దక్కించుకున్న గిల్ల మహేష్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:



కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని చీర్యాల్ ద్వారకామయి ఎన్‌క్లేవ్‌లో రెండవ వార్షిక గణపతి చతుర్థి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సంప్రదాయ గణపతి లడ్డూ వేలం ఉత్సాహభరితంగా సాగింది.

వేలంలో గిల్ల మహేష్ రూ.2,00,116కు గణపతి లడ్డూను కైవసం చేసుకున్నారు. ప్రత్యేకంగా, వరుసగా రెండో ఏడాది కూడా గిల్ల శ్రీకన్యగిల్ల మహేష్ దంపతులే లడ్డూను దక్కించుకోవడం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో ఎన్‌క్లేవ్ వాసులు, భక్తులు, ఉత్సవ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ఎం.కె. ప్రసాద్, పి.బి.ఎస్.ఎస్. శ్రీనివాస్, గుగులోత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు గిల్ల శ్రీకన్యగిల్ల మహేష్ దంపతులను అభినందించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న ఎన్‌క్లేవ్ నివాసులు, భక్తులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయకుని పూజలో గోలి శ్రీనివాస్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:

కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండల కేంద్రంలో బుద్ధినాథ్ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వినాయకునికి పుష్పాలు,కొబ్బరికాయలు సమర్పించి భక్తిశ్రద్ధలతోపూజాకార్యక్రమంలోపాల్గొన్నారు.నియోజక వర్గప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వినాయకుడిని పూజించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు అతిథులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్,కోట శ్రీనివాస్,చుక్కనిరంజన్,సురమల్లసుభాష్,చందు,కుడుముల శ్రీనివాస్ రెడ్డి,అనంతుల సైదులు,శ్రీశైలం,గుత్తి బాలస్వామి,రాములు,నిర్వాహకులుసతీష్,కిరణ్,బుజ్జి, చింటు,గణేష్,కార్తిక్,భరత్,వస్పులకృష్ణ,శివ,కార్యకర్తలు, యువకులు,గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# మోహనయ్య వ్యవసాయ భూమిని బీడు భూమిగా మార్చడం సిగ్గుచేటు: తుల్లిబిల్లి అశోక్ బాబు







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం దోర్నకంబాల గ్రామానికి చెందిన ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన పి. మోహనయ్య గత 16 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూమి విషయంలో న్యాయం చేయాలని రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు డిమాండ్ చేశారు.మోహనయ్య తన వ్యవసాయ భూమిలోని బావి నీటిని వినియోగించుకుంటూ పంటలు సాగు చేసుకుంటున్నప్పటికీ, ప్రస్తుతం ఆ భూమిని బీడు భూమిగా మారే పరిస్థితి ఏర్పడిందని అశోక్ బాబు ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన న్యాయం జరగలేదని పేర్కొన్నారు.వ్యవసాయ బావిని వినియోగించుకునే హక్కు మోహనయ్యకు ఉన్నప్పటికీ, కుల వివక్షతో ఆయనను అవమానిస్తూ ఆర్థికంగా నష్టపరిచేలా వ్యవహరిస్తున్నారని అశోక్ బాబు ఆరోపించారు. ఆధునిక సమాజంలోనూ కుల వివక్షకు తావు ఇవ్వడం బాధాకరమన్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, మోహనయ్యకు న్యాయం చేయడంతో పాటు కుల వివక్షకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న షణ్ముఖచారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మోహనయ్య తన వ్యవసాయ భూమిని యధావిధిగా సాగు చేసుకునేలా అధికారులు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల జేఏసీ ఉపాధ్యక్షులు మిజూరు మాధవ్, బహుజన ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బాల మల్లికార్జున మహర్, మాలల జేఏసీ నాయకులు యేసయ్య, టీ. క్రాంతికుమార్, ఇరవరం బాలు, మురళీకృష్ణయ్య తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.మోహనయ్యకు తక్షణమే న్యాయం చేయకపోతే చంద్రగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని నాయకులు హెచ్చరించారు.

# పోలవరం నిర్వాసితులకు పూర్తి పరిహారం ఇవ్వాలి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పేరుతో అన్యాయం చేయొద్దు కాంటూర్, దశల పేరుతో నిర్వాసితులను విభజించొద్దు : సీపీఎం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:

పోలవరం ప్రాజెక్టు బాధితులకు పూర్తి పరిహారం, పునరావాసం కల్పించకుండా వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పేరుతో సమస్యను ముగించే ప్రయత్నం చేయొద్దని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మొడియం నాగమణి డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ, పునరావాస చట్టం ప్రకారం బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సీపీఎం కుక్కునూరు మండల కమిటీ సమావేశం స్థానిక సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కుక్కునూరు మండలాన్ని మొత్తం ఒక యూనిట్‌గా పరిగణించి ప్రాజెక్టు బాధితులందరికీ సమానంగా పరిహారం, పునరావాసం కల్పించాలని అన్నారు. 41.15 కాంటూర్, మొదటి దశ, రెండో దశ పేరుతో బాధితులను విభజించడం సరికాదన్నారు. కుక్కునూరు మండలంలోని 41.15 కాంటూర్ పరిధిలోని ఎనిమిది గ్రామాల బాధితులకు ప్యాకేజీలు అందించినప్పటికీ, పెళ్లయిన ఆడపిల్లలకు ప్యాకేజీలు ఇవ్వలేదన్నారు. తరలించే నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మొదటి దశ, రెండో దశ పేరుతో కాకుండా మండలం మొత్తాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అందరికీ న్యాయం చేయాలని కోరారు. గిరిజనులకు రూ.6.86 లక్షల ప్యాకేజీగా ఉన్న మొత్తాన్ని పాత ధరల ప్రకారం కాకుండా ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంచి చెల్లించాలని అన్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన రూ.10 లక్షల ప్యాకేజీ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమికి భూమి, ఇళ్ల స్థలం, పునరావాసం, పూర్తి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించాలని కోరారు. ప్రతి ఏడాది చిన్నపాటి వరదలకే ముంపునకు గురవుతున్న గ్రామాలను కేవలం కాంటూర్ లెక్కల ఆధారంగా రెండో దశలోకి నెట్టడం వల్ల బాధితులకు అన్యాయం



జరుగుతోందన్నారు. ప్రభుత్వ ఖర్చు తగ్గించేందుకు దశలుగా విభజించడం, కొంతమందికి మాత్రమే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయడం ఆపాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, మండల కమిటీ సభ్యులు మేడిపల్లి బాబు, భూయ్యన శ్రీను, షేక్ వలీ పాషా, పట్ల లక్ష్మయ్య, శాఖా కార్యదర్శులు ఎం.డి. ఫుల్లు, షేక్ ఖాసిం, సరియం హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్‌ల వెరిఫికేషన్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:

లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామపంచాయతీలో చేయూత పింఛన్ లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను ఎంపీవో సల్మాన్‌రాజ్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్ పథకానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంతోపాటు వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారుల కుటుంబ పరిస్థితులు, అర్హతలు, అందుబాటులో ఉన్న వివరాలను పరిశీలించి నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్కరూ పింఛన్ సౌకర్యానికి దూరం కాకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి



సూచించారు. పింఛన్ లబ్ధిదారుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అవసరమైన ధ్రువపత్రాలు, క్షేత్రస్థాయి వివరాలను పరిశీలించాలని తెలిపారు.

గ్రామపంచాయతీపరిధిలోనిలబ్ధిదారులకుసంబంధి



చినసమాచారాన్ని సక్రమంగా సేకరించి ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండపల్లి గ్రామంలో వీఓ భవనం ప్రారంభం

## ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే రామారావు పటేల్.. గ్రామాభివృద్ధికి ప్రభుత్వ సహకారం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:

నిర్మల్ జిల్లా భైంసా మండలం పెండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘాల వీఓ భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా డీఆర్‌డీవో పీడీ విజయలక్ష్మి, భైంసా ఎంపీడీవో నీరజ్ కుమార్ తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు వీఓ భవనం మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడకు రూ.36 లక్షలు, వీఓ బిల్డింగ్‌కు రూ.20 లక్షలు, సీసీ రోడ్లకు రూ.57 లక్షలు, డ్రైనేజీకి రూ.14 లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాలకు రూ.9 లక్షలు, బీటీ రోడ్డు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ



సందర్భంగా గ్రామంలోని అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జాదవ్ గంగు బాయి, వార్డు సభ్యులు, గ్రామ వీఓసీ సభ్యులు, గ్రామ ప్రజలు, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింధె ఆనందరావు పటేల్, హెచ్ఎం, అమృత్, ఉపాధ్యాయులు ఏ . గోపాల్, శ్రీనివాస్, తాజుద్దీన్, బ్రహ్మయ్య,. అంగన్వాడీ టీచర్ సంధ్య, యశోద తోపాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం,సెప్టెంబర్,22, 2026
www.trinetnews.com

# ఆలూరు మర్రి స్వామి మఠం కాలనీ ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
ఆలూరులోని మర్రి స్వామి మఠం కాలనీ ప్రజలు తమ కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకువచ్చారు.
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తెలుసుకున్న వైకుంఠం జ్యోతి వెంటనే విద్యుత్ శాఖకు సంబంధించిన అధికారులతో మాట్లాడి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆమె చొరవతో అధికారులు స్పందించి కేవలం గంట వ్యవధిలోనే విద్యుత్ స్తంభాల సమస్యకు పరిష్కారం చూపించారు.ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపిన వైకుంఠం జ్యోతి కి మర్రి స్వామి మఠం కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎంతోమంది నాయకులు ఆలూరు ను పరిపాలన చేసిన మర్రి స్వామి మఠం కాలనీ ప్రజల సమస్యలను పట్టించుకోలేదు. ఆ కాలనీవాసులు సమస్యలతో విసిగివేసారి ఎన్నోసార్లు అధికారులకు అర్జీల రూపంలో సమస్యలను తెలిపిన ఎవరూ పట్టించుకోలేదు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి కి మర్రి స్వామి మఠం కాలనీవాసులు తమ సమస్యలను తెలపడంతో వెంటనే స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించిన అందులకు ఆ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మా సమస్యలు పరిష్కరించిన టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి శివప్రసాద్ కు అండగా ఉంటామని రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా మేము ముందుకు నడుస్తామని ఆ కాలనీవాసులు





తెలియజేశారు..

# తొట్టెల వేడుకల్లో పాల్గొన్న

**-రమావత్ రవీంద్ర కుమార్ నాయక్**
**-కేతావత్ భీల్యా నాయక్**
**-నేనావత్ కిషన్ నాయక్**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
చింతపల్లి మండల మాజీ జడ్పీటిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి గారి మనుమడు సౌమ్య-అనిల్ రెడ్డి కుమారుడి తోట్టెల వెడుక హైదరాబాద్ నాగోల్ పిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో జరుగగా అట్టి కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, కేతావత్ బీల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్, ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కుసుకుంట్ల ప్రభాకర్,పైళ్ళ శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్ - పూడూరు రహదారిపై గుంతల భయం: వాహనదారుల నరకయాతన!



**- ఓ ఆర్ ఆర్ సమీపంలో చెరువులను తలపిస్తున్న రోడ్లు..**
**- పట్టించుకోని అధికారులు, రోజు పెరుగుతున్న ప్రమాదాలు.**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
మేడ్చల్ పట్టణ పరిధిలోని మునీరాబాద్ గ్రామం, పూడూరు నుండి అయ్యప్ప స్వామి దేవాలయానికి, ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వానంగా తయారైంది. రోడ్డంతా భారీ గుంతలు ఏర్పడి చెరువులను తలపిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో మోకాళ్ల లోతు నీరు నిలిచిపోవడంతో రహదారిపై ఏముందో తెలియక ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. నిత్యం స్థానికులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు ప్రయాణించే ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి గుంతలను పూడ్చాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం.. స్థానిక ఎన్నికల్లో ప్రతి చోటా వైఎస్సార్‌సీపీ పోటీ చేయాలి: మాజీ మంత్రి విడదల రజిని

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టకాలంలోనూ అంకితభావంతో పనిచేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ ఎప్పటికీ అండగా ఉంటుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో పార్టీ అభ్యర్థులు పోటీ చేసేలా శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
"ప్రతి చోటా పోటీ చేయాలి.. రాజీ అనే మాటకు తావుండకూడదు. కార్యకర్తలకు ఎక్కడైనా ఇబ్బంది వస్తే నేను స్వయంగా అక్కడికి వచ్చి అండగా నిలబడతాను" అని విడదల రజిని స్పష్టం చేశారు.
నియోజకవర్గంలో పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడకుండా ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిపై పోరాడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.
జగనన్న 2.0 పాలనలో కార్యకర్తలదే కీలక పాత్ర ఉంటుందని విడదల రజిని గారు పేర్కొన్నారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్త సేవలను గుర్తించి, వారికి తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించే విధంగా ముందుకు సాగుతామని తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.అనంతరం పార్టీలో వివిధ హోదాల్లో నియమితులైన నాయకులు, కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ ఐడీ



కార్డులను పంపిణీ చేశారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి గారు, నాదెండ్ల మండల నాయకులు, గ్రామాల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో నియమితులైన నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిందలేయడం.. పారిపోవడం, బురదజల్లడం.. ముఖం చాటేయడం జగన్ కు అలవాటే: ప్రత్తిపాటి



**- డీఎస్సీ క్రీడా కోటా అభ్యర్థులు తమ నిజాయితీని నిరూపిస్తాం..రమ్మంటే, భయంతో జగన్ వారిపైకి రౌడీషీటర్లను ఉసిగొల్పాడు : ప్రత్తిపాటి**
**- 2019లో ప్రజలు అనర్హుడిని ముఖ్యమంత్రిని చేసి అనర్థాలు కొని తెచ్చుకున్నారు : ప్రత్తిపాటి**
**- మెగా డీఎస్సీ 2025కి ఎంపికైన వారంతా అర్హులు..సమర్థులే : ప్రత్తిపాటి.**
**- జగన్ ఎన్ని అభాండాలు వేసినా లోకేశ్ ఛరిష్మాను తగ్గించలేడు. ఆయన సమర్థతకు సరితూగలేడు : ప్రత్తిపాటి.**
**- అర్థంపర్థం లేని ఆరోపణలతో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ..రాష్ట్రంలో ఉద్రిక్తతలు రేపాలన్నదే జగన్ కుయుక్తి :ప్రత్తిపాటి**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
" ప్రజాస్వామ్యంలో నిరాధార ఆరోణలు..నిందలకు ప్రాధాన్యత ఉండదని, అవి ఎప్పటికీ ప్రజలకు చేరువ కావనే వాస్తవాన్ని జగన్ గ్రహించాలి. డీఎస్సీ అక్రమాలంటూ పదేపదే ప్రభుత్వంపై నిందలేస్తున్న జగన్.. వైసీపీనేతలు, మెగా డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థుల ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారు. రాజకీయాల్లో ప్రతిసారి తన విశ్వసనీయతను తానే ప్రశ్నార్థకంగా మార్చుకోవడంలో జగన్ ఎప్పుడూ పైచేయి సాధిస్తూనే ఉన్నాడు. తన ప్రభుత్వంలో మంజూరైన స్పోర్ట్స్ సర్టిఫికెట్లను తానే తప్పుపట్టడం ద్వారా జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నాడు. మంత్రి లోకేశ్ ను ఏదో రకంగా ప్రజల్లో అప్రతిష్ఠ పాలు చేయాలన్న దురాలోచనతోనే జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నాడని ప్రజలకు పూర్తిగా అర్థమైంది.
మద్యం కుంభకోణమనే విషవృక్ష తల్లివేరు జగన్.. అధికారులు, నాయకులు పిల్లవేర్లు. కూకటివేళ్లతో సహా జగన్ అవినీతిని పెకిలిస్తేనే కల్తీమద్యం మృతులకు ఆత్మశాంతి.. వారి కుటుంబాలకు నిజమైన సంతోషం కలుగుతాయి రూ.3,500 మద్యం స్కామ్ కింగ్ పిన్, లేని డీఎస్సీ అక్రమాలపై ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తూండటం విచారకరం. తన ఐదేళ్ల అక్రమార్జన, అవినీతి వ్యవహారాల లోగుట్లు ఒక్కొక్కటిగా బయట పడుతున్న తరుణంలో, వాటిపై ప్రజల్లో చర్చ జరగకూడదనే జగన్ డీఎస్సీ క్రీడా కోటా అంశాన్ని తెరపైకి తెచ్చి, కష్టపడి ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల్ని రోడ్డుకీడుస్తున్నాడు. అభ్యర్థులు బహిరంగంగా రోడ్లపైకి వచ్చి తమ నిజాయితీని నిరూపిస్తాం.. తమను తప్పుపట్టిన వారు బయటకు రావాలంటుంటే జగన్ ముఖం చాటేశాడు. అది చాలదన్నట్టు వైసీపీ గూండాలు, రౌడీ మూకల్ని ఉన్నతులైన ఉపాధ్యాయుల పైకి పంపి ఉన్మాద చర్యలకు పాల్పడ్డాడు.
నిన్నటివరకు డీఎస్సీ అభ్యర్థులపై నిందలేసిన జగన్, నేడు వారిపై గూండాగిరి చేయించడం ఆయనలోని భయాన్ని అభద్రతాభావాన్ని బహిర్గతం చేసింది. గతంలో కర్నూలు, విజయవాడలో డీఎస్సీ ఉపాధ్యాయులు గొంతెత్తగానే... జగన్, వైసీపీ నేతలు తోకముడిచారు. నేడు డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు ఆధారాలతో సహా నిలదీస్తుంటే.. వారిపైకి రౌడీషీటర్లను ఉసిగొల్పి, జగన్ ముఖం చాటేశాడు. వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన క్రీడా సర్టిఫికెట్లను జగనే తప్పుపట్టడం ..ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. నిందలేయడం.. పారిపోవడం, బురద జల్లడం... జారుకోవడం జగన్ కు అలవాటుగా మారింది.. 2019లో ప్రజలు అనర్హుడిని ముఖ్యమంత్రిని చేసి అనర్థాలు కొని తెచ్చుకున్నారు. కానీ మెగా డీఎస్సీ 2025కి ఎంపికైన వారంతా అర్హులు..సమర్థులే. ఈ సత్యాన్ని గ్రహించనంత కాలం, జగన్ ప్రజల దృష్టిలో రాజకీయ అసమర్థుడిగానే మిగిలిపోతాడు. జగన్ ఎన్ని అభాండాలు వేసినా, ఆరోపణలు చేసినా లోకేశ్ ఛరిష్మాను తగ్గించలేడు. ఆయన పనితీరు, సమర్థతకు ఏ మాత్రం సరితూగలేడు. అర్థం పర్థం లేని ఆరోపణలతో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ..రాష్ట్రంలో ఉద్రిక్తతలు రేపాలన్నదే జగన్ కుయుక్తి." అని ప్రత్తిపాటి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# కల్వకుర్తిలో బోరు మోటర్ దొంగల అరెస్టు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
కల్వకుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతుల వ్యవసాయ పొలాల వద్ద రాత్రి వేళల్లో బోరు మోటార్లను దొంగిలించి అదేవిధంగా ఈరోజు గత నెల రోజులుగా కల్వకుర్తి, ఊరుకొండ చుట్టుప్రక్కల ప్రాంతాలలో రైతుల వ్యవసాయ పొలాల వద్ద కేబుల్ వైర్లు దొంగతనం చేస్తున్న నేపాల్ కు చెందిన కృష్ణ దామి అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఒక మోటర్ ను మరియు దాదాపు 500 మీటర్ల కేబుల్ వైర్ ను స్వాధీనపరచుకొని కల్వకుర్తి పోలీసులు దొంగను అరెస్ట్ చేసి డిమాండ్ కు తరలించారు.



# స్మార్ట్ రేషన్ కార్డు లు పంపిణి చేసిన గాజర గ్రామ సర్పంచ్:-శ్రీ. పులిగిల్ల శ్రీపతి రావు గారు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
వంగూరు మండలంలోని గాజర గ్రామములో గల స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాజర గ్రామ గౌరవ సర్పంచ్ శ్రీ. పులిగిల్ల శ్రీపతి రావు గారు లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డు లు పంపిణి చేసారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేషన్ కార్డు లు అందిస్తుందని, కార్డు లు, వాటర్ ప్రూఫ్ తో పాటు పలు భద్రత ఫిచర్లు, క్యూ ఆర్ కోడ్ లో ఉంటాయని ఆయన తెలిపారు.
కార్యక్రమం లో గాజర గ్రామ పంచాయతీ ఉపా సర్పంచ్ శ్రీమతి కోట్ల.సునీతమ్మ –కొండల్ యాదవ్ గారు, గ్రామ వార్డ్ సభ్యులు శ్రీ. కటికర్ల ఆంజనేయులు గారు, శ్రీ. చింతకుంట్ల.సైదులు గారు,శ్రీమతి. పిల్లి చామంతి నారాయణ గారు,శ్రీమతి చింతకుంట్ల.లలిత నిరంజన్ గారు, గాజర గ్రామ డీలర్ శ్రీ. సహోధర్ సెట్ గారు,గ్రామ పెద్దలు శ్రీ. సునేమోని వెంకటయ్య గారు గాజర గ్రామ కార్యదర్శి శ్రీ. రాజు సార్ గారు, ఈూా శ్రీమతి.భారతి మేడమ్ గారు,RWS A.E సార్ గారు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేశుని మండపం వద్ద ప్రత్యేక పూజలు.

**- మహా అన్నదానం...**
**- ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
కోరుట్ల పట్టణ భీముని దుబ్బా ప్రాంతంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణనాథుని దర్శించుకుని గణపతి హోమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్లతో కలిసి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ చేపట్టారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ గణనాథుని కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# తొట్టెల వేడుకల్లో పాల్గొన్న గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చింతపల్లి మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి గారి మనవడి తొట్టెల వేడుకలు హైదరాబాద్ నాగోల్‌లోని 'పిఎంఆర్ కన్వెన్షన్'లో ఘనంగా జరిగాయి.
ఈ కార్యక్రమంలో గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అండే కార్ అశోక్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.
ఈ వేడుకల్లో కాశగోని యాదయ్య, అంకం శ్రీనివాస్, ఆకుతోట నరసింహ, దొంతోగోని జంగయ్య, కట్కూరి నారాయణ గౌడ్, బాధపెల్లి వెంకటయ్య, పోలేపల్లి నరేష్, బొడ్డు మధుసూదన్, ఐలవోని రాజీవ్, గడ్డం శేఖర్ గౌడ్, గనగోని అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పొలగోని రాములమ్మ మృతి బాధాకరం

**- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
చింతపల్లి మండలం, తీదేడు: తీదేడు గ్రామానికి చెందిన పొలగోని రాములమ్మ మృతి చెందడం ఎంతో బాధాకరమని తీదేడు గ్రామ ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ అన్నారు. రాములమ్మ మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా రాములమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, రాములమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో ధరణిపతి రమణారావు, బొడ్డు



ఆంజనేయులు, కలగోని రాజుగౌడ్, శ్రీను దాసరి, రాసిక హరీష్, నేలపట్ల అనిల్, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం – హాలియా ఆధ్వర్యంలో డా॥ కొండ లక్ష్మణ్ బాపుజి వర్ధంతి కార్యక్రమం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 21:**
హాలియా మున్సిపాలిటీ పరిధిలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు డా॥ కుకుడాల ఆంజనేయులు గారి ఆధ్వర్యం లో శ్రీ కొండ లక్ష్మణ్ బాపుజి వర్ధంతి కార్యక్రమన్నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల ద్వార విద్యార్థులకు అందించాలని ప్రభుత్వనికి సూచన చేయడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు డా॥ కుకుడాల ఆంజనేయులు , కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నమని సుధాకర్, గౌరవ సలదారులు కొంగరి రమణయ్య , కొంగరి రవి, యువజన సంఘం అధ్యక్షుడు గద్దె నాగరాజు, గుజ్జరి నవీన్, కార్యక్రమంలో పాల్గొన్న వారు మూషీనీ యాదగిరి, అయిటిపాముల హరి బాబు, రాము, గడ్డం కృష్ణయ్య, నామిని ఆనంద్, పలువురు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం,సెప్టెంబర్,22, 2026
www.trinetnews.com

# ఓబీసీలకు కులాల వారీగా జనగణన చేయాలి: బీసీ సంఘాల డిమాండ్

## గన్‌పార్క్‌లో అమరవీరుల స్థూపం వద్ద నిరసన





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబరు 21:**
జనగణలో కునగనన కావాలి, ఓబీసీలకు ప్రత్యేక కాలం చేపట్టలని, ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే ఓబీసీలకు కులాల వారీగా జన గనన చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం బిసి పొలిటికల్ ఫ్రింట్ సంయుక్త ఆధ్వర్యంలో గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హాజరైన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవిలు, బీసీ పొలిటికల్ ఫ్రెండ్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, కన్వీనర్ లు అయిలి వెంకన్న గౌడ్, ఎస్. దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బైరి శేఖర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, బీసీ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్,21.గణేష్ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన గణ నాధులను సోమవారం మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు.



**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్ ,**
రాంగోపాల్ పేట డివిజన్...రాంగోపాల్ పేట డివిజన్ లోని విక్టోరియా గంజ్ లో టీమ్ విక్టోరియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాధుడిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కోటేశ్వర్ గౌడ్, చంద్ర ప్రకాష్, అరుణ్ భట్, జనార్ధన్, నిర్వాహకులు శివ, పవన్, మనోజ్, సన్నీ, చిన్న తదితరులు ఉన్నారు.

భోలక్ పూర్ లో...బన్సీలాల్ పేట డివిజన్ లోని భోలక్ పూర్ లో శ్రీ సాయి సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాధుడిని సోమవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు.



కార్యక్రమంలో పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, కొత్తూరు వెంకట్, వినోద్, శ్రీకాంత్ రెడ్డి, ముక్కా శ్రీనివాస్, సురేష్, నిర్వాహకులు సాయి, నవీన్, చింటూ, కార్తీక్ తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి చక్ బాల్ పోటీలకు చిలకలూరిపేట విద్యార్థిని ఎంపిక



**చిలకలూరిపేట , ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్ 21:**
చిలకలూరిపేట ఎస్.కె.కె. ఎస్.సి.వి.ఎస్ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థిని వలేరు శైలజ జాతీయ స్థాయి చక్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అక్టోబర్ 8 నుండి 10 వరకు అస్సాంలోని గౌహతిలో జరగనున్న 17వ జూనియర్ నేషనల్ చక్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరఫున పల్నాడు జిల్లా నుండి ఆమె ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఏపీ చక్ బాల్ అసోసియేషన్ తెలిపింది. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన శైలజను కళాశాల యాజమాన్యం ఘనంగా అభినందించింది. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం గర్వకారణమని, జాతీయ స్థాయిలో విజయం సాధించి కళాశాలకు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆమె మంచి పేరు తీసుకురావాలని యాజమాన్యం ఆకాంక్షించింది. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, కార్యదర్శి మైలవరపు శివానంద కుమార్, ఉపాధ్యక్షులు డా. కందిమళ్ళ సాంబశివరావు, జాయింట్ సెక్రటరీ బేతంచెర్ల రామకోటేశ్వరరావు, కోశాధికారి బచ్చు రామలింగేశ్వరరావు, ప్రిన్సిపాల్ పుల్లెల శ్రీనివాసరావు మరియు ఫిజికల్ డైరెక్టర్ ఎన్. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గతం కంటే ఘనంగా దసరా మహోత్సవాలు

**విజయవాడ, ట్రైనెట్ న్యూస్ ,**
విజయవాడ ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 10 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారి దసరా మహోత్సవాలను గతం కంటే ఘనంగా, భక్తులకు మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో దసరా ఏర్పాట్లపై అధికారులు చర్చించారు. భక్తుల భద్రతకు ఏఐ సాంకేతికతనువినియోగించడంతో పాటు ఏఐ కెమెరాలు, డ్రోన్లు, డిజిటల్ స్క్రీన్లు, ప్రత్యేక మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తీసుకురానున్నారు. క్యూలైన్లలో భక్తులకు దర్శనానికి పట్టే సమయాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసేలా చర్యలు చేపడుతున్నారు.మొత్తం 22 పార్కింగ్ ప్రాంతాలు, మూడు హోల్డింగ్ ఏరియాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. స్మార్ట్ లడ్డూ వెండింగ్ మెషీన్లు, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సేవలు, పారిశుధ్యం, రవాణా తదితర సౌకర్యాలను కల్పించనున్నారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉచిత దర్శనాలు, ప్రసాదాల పంపిణీకి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.దుర్గాఘాట్ సమీపంలో 24 గంటలూ పనిచేసే కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి,



క్షేత్రస్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సమన్వయం చేయనున్నారు. భక్తుల ఫిర్యాదులు, సూచనలపై తక్షణమే స్పందించేలా సిబ్బందిని అందుబాటులో ఉంచనున్నారు.
దసరా ఉత్సవాలకు సుమారు 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. భక్తుల భద్రత కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత చైల్డ్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా అమలు చేయనున్నట్లు సీపీ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు.
సమావేశంలో వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్, దుర్గగుడి ఈవో వీకే శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అక్టోబర్ 16న మూలా నక్షత్రం రోజున ముఖ్యమంత్రి ఆలయానికి రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా, ఇతర ఏర్పాట్లపైనా అధికారులు సమీక్షించారు.

# రాంగోపాల్‌పేట్‌లో వినాయక మండపాల సందర్శన.. ప్రత్యేక పూజలు నిర్వహించిన మర్రి శశిధర్ రెడ్డి

















**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21.**
రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లోని వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రివర్యులు, ఎన్ ఎం డి ఏ మాజీ ఉపాధ్యక్షులు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మర్రి శశిధర్ రెడ్డి , స్థానిక బీజేపీ నాయకులతో కలిసి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు

# బీసీ మహిళలకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం అప్లికేషన్ ప్రక్రియ , పథకం అమలుపై చర్చ బీసీ గురుకులాలు, హాస్టల్ ల పనితీరుపై చర్చ

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:**
బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, విద్యా కార్యక్రమాలపై మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీ మహిళలకు అందిస్తున్న 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం అప్లికేషన్ ప్రక్రియ,పథకం అమలు, బీసీ గురుకులాలు, హాస్టళ్ల పనితీరు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై మంత్రి విస్తృతంగా చర్చించారు.
'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం కింద ఇప్పటివరకు 4 లక్షల 6 వేల దరఖాస్తులు అందినట్లు అధికారులు మంత్రికి వివరించారు. కుట్టు మిషన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 30వ తేదీతో ముగియనున్నందున, అర్హులైన బీసీ మహిళలకు పథకం ప్రయోజనం అందేలా ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.
గురుకులాలు, హాస్టళ్లలో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం
మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు, బీసీ హాస్టళ్ల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు.
విద్యార్థులకు పాఠ్యప్రణాళికతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని



సూచించారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం మరింత మెరుగైన ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని మంత్రి సూచించారు. గురుకులాలు, హాస్టళ్లలో విద్యా ప్రమాణాల మెరుగుదల, మౌలిక వసతుల కల్పన, క్రీడలకు ప్రాధాన్యం, సిబ్బంది నియామకాలు, డిజిటల్ విద్య, ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కుల సంఘాలతో సమన్వయం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.
బీసీల ఆర్థికాభివృద్ధికి చర్యలు
బీసీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నైపుణ్యాభివృద్ధితో పాటు పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.
విద్యార్థులు చదువుతో పాటు తమ ప్రతిభను వివిధ రంగాల్లో అభివృద్ధి చేసుకునేలా అవసరమైన అవకాశాలను కల్పించాలని అధికారులకు సూచించారు.
గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి
రాష్ట్రంలో మొత్తం 327 బీసీ గురుకుల పాఠశాలలు ఉండగా, ప్రస్తుతం కేవలం 21 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో, వివిధ జిల్లాల్లో గురుకుల పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థల సేకరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే స్థలం అందుబాటులో ఉన్న గురుకుల పాఠశాలలకు భవనాల నిర్మాణం చేపట్టేందుకు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కతో చర్చించి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అలాగే బీసీ గురుకులాలు, హాస్టళ్ల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. బీసీ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.
సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బాల మాయాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

## కేంద్రం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలి: మంత్రి వాకిటి శ్రీహరి

**- ఖేలో ఇండియా ద్వారా తెలంగాణ నిర్వహణ సామర్థ్యాన్ని దేశానికి చాటాలి**
**- క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక అధికారులకు సమగ్ర సౌకర్యాలు కల్పించాలి**
**- పోటీల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు ఉండకూడదు**



**-హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:**
రాష్ట్రంలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టాలని రాష్ట్ర క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా తెలంగాణకు మంచి గుర్తింపు తీసుకువచ్చేలా అత్యున్నత ప్రమాణాలతో పోటీల నిర్వహణకు కృషి చేయాలని సూచించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 ఏర్పాట్లపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏ.పీ. జితేందర్ రెడ్డి, క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (హాఫు+) వైస్ చైర్‌పర్సన్
అండ్ ఎండీ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ తెలంగాణకు లభించిన గౌరవప్రదమైన అవకాశమని అన్నారు. ఈ పోటీల నిర్వహణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అప్పగించడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక అధికారులు, ఇతర ప్రతినిధులకు నాణ్యమైన వసతి, రవాణా, భోజనం, భద్రత, వైద్య సేవలు, ఆధునిక క్రీడా వేదికలు, అవసరమైన క్రీడా పరికరాలు వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను కేవలం క్రీడా పోటీలుగా మాత్రమే కాకుండా తెలంగాణ క్రీడా సామర్థ్యాన్ని, నిర్వహణ నైపుణ్యాన్ని దేశానికి చాటిచెప్పే వేదికగా భావించాలని మంత్రి అన్నారు. రాష్ట్ర క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచేలా వారికి అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం, సౌకర్యాలు కల్పించాలన్నారు. క్రీడాశాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, వివిధ ప్రభుత్వ శాఖలు, క్రీడా సంఘాలు మరియు ఇతర భాగస్వామ్య సంస్థల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి బాధ్యతను స్పష్టంగా నిర్వచించి, పోటీల నిర్వహణ పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన తొలి ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం అక్టోబర్ మొదటి వారంలో న్యూఢిల్లీ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను కమిటీల్లో భాగస్వామ్యం చేసి శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు చెప్పారు.
రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏ.పీ. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ కోసం ఏర్పాటు చేసే ఉప కమిటీలలో సంబంధిత క్రీడా సంఘాల ప్రతినిధులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు.
స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్‌పర్సన్ అండ్ ఎండీ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణకు సంబంధించి స్పోర్ట్స్ అథారిటీ చేపడుతున్న చర్యలు, వివిధ శాఖలతో సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై సమావేశానికి వివరించారు.
చివరగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను దేశం గుర్తుంచుకునే స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు వచ్చే క్రీడాకారులు, అధికారులు రాష్ట్ర ఆతిథ్యాన్ని, నిర్వహణను మంచి అనుభూతిగా గుర్తుంచుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## నిమజ్జనానికి అనుమతి ఇవ్వాలంటూ ట్యాంక్ బండ్ పై నిరసన

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:
నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ట్యాంక్ బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతి ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఆందోళనకు దిగారు. నిమజ్జనంపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ట్యాంక్ బండ్ వద్ద బైఠాయించారు. నిరసనలో భాగంగా అక్కడ చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లను ఉత్సవ సమితి ప్రతినిధులు తొలగించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో పలువురు పోలీసులు కిందపడిపోయారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్‌పై గణేశ్ నిమజ్జనానికి అనుమతి ఇవ్వాల్సిందేనని భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. బారికేడ్లను తొలగించిన అనంతరం వారు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా



భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా, గణేశ్ నిమజ్జనం వేళ ట్యాంక్ బండ్ వద్ద ఆంక్షలపై ఉత్సవ సమితి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినప్పటికీ, ట్యాంక్ బండ్ వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ట్యాంక్ బండ్ వద్ద నిరసనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం దోచుకుంది:
## -కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రమ్యా రావు




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:
సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తూ ప్రజల మద్దతు పొందుతుంటే 22ఏ అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రమ్యారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని ఆమె విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. 'మాకు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. నేను కేసీఆర్ సొంత అన్న బిడ్డను. కేటీఆర్ ఆరోపిస్తున్నట్లుగా ఆ వందల ఎకరాలలో మా భూమి ఎక్కడ ఉంది? నేను, కవిత ఇద్దరం ఇంటి వాళ్లం. మేము కాకుండా సంబంధంలేని సంతోష్ రావు కేసీఆర్ దగ్గర ఎందుకు ఉంటున్నాడు? అని ఆమె ప్రశ్నించారు. ఆయన అడ్డగోలుగా సంపాదించి నన్ను, కవితను ఇంటి నుంచి బయటకు పంపిస్తే నువ్వు (కేటీఆర్) ఎందుకు మౌనంగా ఉంటున్నావు? నీకు సంతోష్ బినామీనా? ఎందుకు భయపడుతున్నావు?' అని రమ్యారావు వ్యాఖ్యానించారు.

గ్రామానికి సంబంధంలేని వారు కూడా పట్టాలు తీసుకున్నారు

సంతోష్ రావుకు 2013లో క్వారీలో 25 శాతం వాటా ఉండేదని, 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులో ముంపుకు గురైందంటూ సంతోష్ ఇంటి వాళ్లందరూ ఇళ్ల పట్టాలు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. కుదురుపాక గ్రామానికి సంబంధం లేని వారు కూడా ప్లాట్లు తీసుకున్నారని విమర్శించారు. కుదురుపాక గ్రామంలో ఒక్క సంతోష్ రావు, ఆయన కుటుంబ సభ్యులు కలిసి 8 ప్లాట్లు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. '2018లో సంతోష్ రావుకు రాజ్యసభలో అవకాశం ఇచ్చారు. ఆ సందర్భంగా సంతోష్ ఒక్క ప్లాట్‌ను మాత్రమే అఫిడవిట్‌లో చూపించారు. 8 ప్లాట్లు తీసుకుని ఒక్క ప్లాటే ఎలా చూపించారు? 200 గజాల భూమిని కూడా వదలకుండా అడ్డగోలు అక్రమాలకు పాల్పడ్డారు. అంతేకాకుండా కుదురుపాక గ్రామంలో మెయిన్ రోడ్డులో బాధితుల భూములను అడ్డగోలుగా కొన్నాడు' అని రమ్యా రావు పేర్కొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి హోమం

నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్
హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో గణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు.

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి హోమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని



తెలిపారు. 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ఏడాది మరింత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కమిటీ సభ్యులు బచ్చు సతీష్, బచ్చు వెంకన్న, సముద్రాల అరవింద్, పొట్టుముత్తు వెంకటేష్, పోలిశెట్టి మహేష్, ఉప్పల శ్రీను, నోముల మహేష్, కర్నాటి గురునాథం, రవీందర్, కుక్కడపు సంతోష్, అక్కి నాగరాజు, బచ్చు విశ్వనాథ్, పామిడి శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం - హాలియా ఆధ్వర్యంలో డా॥ కొండ లక్ష్మణ్ బాపుజి వర్ధంతి కార్యక్రమం

హాలియా మున్సిపాలిటీ పరిధిలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు డా॥ కుకుడాల ఆంజనేయులు గారి ఆధ్వర్యం లో శ్రీ కొండ లక్ష్మణ్ బాపుజి వర్ధంతి కార్యక్రమన్నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల ద్వార విద్యార్థులకు అందించాలని ప్రభుత్వనికి సూచన చేయడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు డా॥ కుకుడాల ఆంజనేయులు , కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నమాని సుధాకర్, గౌరవ సలదారులు కొంగరి రమణయ్య



, కొంగరి రవి, యువజన సంఘం అధ్యక్షుడు గద్దె నాగరాజు, గుజ్జరి నవీన్, కార్యక్రమంలో పాల్గొన్న వారు మూషీనీ యాదగిరి, అయిటిపాముల హరి బాబు, రాము, గడ్డం కృష్ణయ్య, నామిని ఆనంద్, పలువురు పాల్గొన్నారు.

## నరేందర్ ఆహ్వానం మేరకు బోలక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని పీసీసీ వైస్ ప్రెసిడెంట్,



హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,21.
నరేందర్ ఆహ్వానం మేరకు బోలక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ కోట నీలిమ సందర్శించారు.

ఈ సందర్భంగా గణనాథునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, శ్రేయస్సు నిండాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## డేటా సెంటర్స్ గ్రే వాటర్ -ప్రభుత్వం కసరత్తు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:
రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో డేటా సెంటర్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. ప్యూర్ (ఔటర్ రింగ్ రోడ్డు – రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలోని పెరీ అర్బన్) ఏరియాలో భారీ స్థాయిలో డేటా సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే అమెజాన్ వెబ్ సర్వీసెస్ యూనిట్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్కు చెందిన హైపర్ వాల్ట్ అనే కంపెనీ వెయ్యి మెగావాట్ల (ఒక గిగావాట్) సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ కోసం అవగాహన ఒప్పందం కుదిరింది. కంట్రోల్ ఎస్, ఎన్టీటీ గ్లోబల్, ఎన్టీటీ డేటా, సిఫీ, టిల్, మాన్ గ్లోబల్ హోల్డింగ్స్, కాపిటల్ లాండ్ తదితర సంస్థలతో కూడా ఇప్పటికే ఒప్పందాలు కుదిరాయి. మొత్తం 11 గిగావాట్ల సామర్థ్యంతో కూడిన డేటా సెంటర్లలో దాదాపు 5 గిగావాట్ల మేర యూనిట్ స్థాపనకు దాదాపు గ్రౌండ్ వర్క్ క్లియర్ అయింది. ఒక్కో మెగావాటు దాదాపు 15 ఎంఎల్డీల చొప్పున నీరు అవసరమవుతుందని అంచనా వేసింది. కేవలం డేటా సెంటర్లకు మాత్రమే కాక ఫార్మా సహా మిగిలిన పరిశ్రమలకు కూడా ఇదే నీటిని ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. 2 వేల ఎంఎల్డీ వాటర్ బ్యాంక్ జలమండలి ఆధ్వర్యంలో ప్రస్తుతానికి రోజుకు 530 మిలియన్ లీటర్లను సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

అత్తాపూర్ ప్లాంట్ 233 ఎంఎల్డీ, నాగోల్ ప్లాంట్ 290 ఎంఎల్డీ సామర్థ్యంతో ఉండగా.. మరో 39



ఎస్టీపీలతో సుమారు 1,900 ఎంఎల్డీల ట్రీటెడ్ వాటర్ బ్యాంక్ను నిర్వహించవచ్చన్నది జలమండలి భావన తెలుస్తుంది. ప్రస్తుతానికి అత్తాపూర్, నాగోల్ ప్లాంట్ నుంచి రోజుకు 530 ఎంఎల్డీ చొప్పున ట్రీటెడ్ వాటర్ ను పరిశ్రమలు, డేటా సెంటర్లకు సప్లై చేయడానికి రామచంద్రాపురం, పటాన్ చెరు , బీహెచ్ఎల్, సుల్తాన్పూర్, గుండ్ల పోచంపల్లి, గాజులరామారం, జీడిమెట్ల, మౌలాలి తదితర రూట్ల మీదుగా పైప్ లైన్ నిర్మాణం కావాల్సి ఉంది.

అత్తాపూర్ ఎస్టీపీ ద్వారా చందనవెల్లి, షాబాద్ ఏరియాలోని పరిశ్రమలకు నీటిని సరఫరా చేయొచ్చని.. నాగోల్ నుంచి మిగిలిన పరిశ్రమలకు దాదాపు 57 కి.మీ. పైప్లైన్తో సప్లై చేయొచ్చన్నది జలమండలి అంచనా వేసింది.

మొత్తంగా మూసీ పునరుజ్జీవనం ఫస్ట్ ఫేజ్తో దాదాపు 1,900 ఎంఎల్డీలను ఎస్టీపీల ద్వారాల సప్లై చేయొచ్చని జలమండలి భావిస్తున్నది. ఈ ఆలోచనతోనే డేటా సెంటర్లు ఎన్ని వచ్చినా నీటిని సప్లై చేయడానికి ఇబ్బంది లేదని ప్రభుత్వం ధీమాతో ఉంది.

జలమండలికి ఆదాయం

డేటా సెంటర్లు, పరిశ్రమలకు సరఫరా చేసే ట్రీటెడ్ వాటర్ ధరను ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేయకపోయినా.. తక్కువ ధరతో మొదలుపెట్టి, డిమాండ్ పెరిగిన తర్వాత రివైజ్ చేయాలని జలమండలి భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పుడు డొమెస్టిక్ అవసరాలకు సరఫరా చేస్తున్న నీటి ధర 5వేల లీటర్లకు రూ. 500 చొప్పున ఉండగా, ఇందులో సగానికంటే తక్కువ ధరకే డేటా సెంటర్లకు ఇవ్వాలని సర్కార్ ఆలోచిస్తుంది. ప్రారంభంలో ఒక కిలో లీటర్ కు రూ.12 చొప్పున వసూలు చేస్తే రోజుకు 530 మిలియన్ లీటర్ల చొప్పున సంవత్సరానికి జలమండలికి రూ.232 కోట్ల ఆదాయం సమకూరుతుంది.

ఒకవేళ దీన్ని రూ.20గా ఫిక్స్ చేస్తే రూ.387 కోట్లు, రూ. 25గా ఫిక్స్ చేస్తే రూ.484 కోట్ల మేర సమకూరుతుంది.

అమెజాన్ లాంటి కొన్ని డేటా సెంటర్లు సొంతంగానే ఎస్టీపీలను నిర్మించుకుంటున్నాయి. 7 మిలియన్ లీటర్ల ట్రీటెడ్ వాటర్ ను సొంతంగానే రెడీ చేసుకుంటున్నది. మైక్రోసాఫ్ట్ సైతం 310 ఎంఎల్డీలలో కొంత సొంత ఎస్టీపీల ద్వారా సర్దుబాటు చేసుకుంటుంది.

ఎలాగూ గోదావరి నీటిని మూసీకి డైవర్ట్ చేసేలా పైప్లైన్ నిర్మించాలన్న ప్రభుత్వ ఆలోచనతో నగరం తాగునీటి అవసరాలు తీరనున్నాయి.

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి
## విజిలెన్స్ బృందాలతో నిరంతరం తనిఖీలు, దాడులు

**-రాష్ట్ర ఆదాయాన్ని పెంచేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి**
**--ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:
అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా శాఖ పనితీరు, పరిపాలనా అంశాలు, ఆదాయ సమీకరణ, సిబ్బంది నియామకాలు, పదోన్నతులు తదితర అంశాలపై సీఎస్ సమగ్రంగా సమీక్షించారు. శాఖ పరిధిలోని ఖనిజ వనరుల సమర్థవంతమైన వినియోగం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియలను నిబంధనల మేరకు వేగవంతం చేయాలని సూచించారు. సిబ్బంది కొరత కారణంగా శాఖ కార్యకలాపాలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలు, అనధికారికంగా ఖనిజాల తరలింపును అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. అక్రమ కార్యకలాపాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, విజిలెన్స్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు, దాడులు చేపట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు. శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా గనులు, భూగర్భ వనరుల శాఖను మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా సమన్వయంతో పనిచేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ జనరల్ (విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్)డి.ఎస్. చౌహాన్, ఐటీఈ అండ్ సీ సంయుక్త కార్యదర్శి, డైరెక్టర్ మైన్స్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ చే జారీ చేయనైనది.

## పట్టణ పేదల సొంతింటి కలకు తొలి అడుగు
## ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21 :
మహానగరంలోని క్యూర్ పరిధిలో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలోని మల్కం చెరువు సమీపంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ పేదలకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సాధ్యమైనంత దగ్గరలోనే సొంతింటిని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేదలను నగరానికి దూరంగా తరలించడం కాకుండా, ఖరీదైన ప్రాంతాల్లోనే గౌరవంగా నివసించేలా ఇందిరమ్మ టవర్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. పేదవాడి సొంతింటి కలను కేవలం నాలుగు గోడలు, పైకప్పుతో పూర్తి చేయడం తమ ప్రభుత్వ లక్ష్యం కాదని, పేదవాడికి ఆత్మగౌరవంతో జీవించే చిరునామా ఇవ్వడమే లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ భారీగా ఉన్న ప్రాంతాల్లోనే పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఎకరం వందల కోట్ల విలువ చేసే ప్రాంతంలో పేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారికి భద్రత, భరోసా కల్పిస్తోందన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు 17 నుంచి 20 గజాల వరకు అన్‌డివైడెడ్ షేర్‌తో పాటు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, సేల్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి, పైరవీలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, ఎవరి సిఫార్సులు, ఒత్తిళ్లకు లొంగకుండా అర్హత ఆధారంగా ఎంపిక



జరుగుతోందన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు కూడా 'క్యూర్' ప్రాంతంలో లాటరీ ఎంపికలను పబ్లిక్‌గా ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరించే విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గంలో తొలి విడతగా 480 ఇళ్ల చొప్పున నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే పలుచోట్ల టెండర్లు, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు వేగం పుంజుకుంటాయని చెప్పారు.

ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలల్లో తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. "ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేద కుటుంబం నిరాశ చెందాల్సిన అవసరం లేదు. రెండో విడత, మూడో విడత, నాలుగో విడత, ఐదో విడతగా కూడా ఇళ్లు నిర్మిస్తాం. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో 'క్యూర్' ప్రాంతంలో అర్హులైన పేదలకు దశలవారీగా ఇళ్లు అందిస్తాం" అని మంత్రి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే లబ్ధిదారులతో బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలను వేగవంతం చేస్తామని అన్నారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, లబ్ధిదారులు తమ ఇల్లు ఎలా కడుతున్నారో మీ కళ్ల ముందే మీరు చూసుకోవచ్చు. వారానికి ఒకసారి వచ్చి నిర్మాణ పనులను పరిశీలించండి. నాణ్యతలో లోపం కనిపిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయండి. ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.." ఇది ప్రభుత్వం ఇచ్చే ఒక గిఫ్ట్ కాదు.. మీ పిల్లలకు, మీ భవిష్యత్ తరాలకు మిగిలే ఆస్తి. రాయదుర్గం వంటి ప్రాంతంలో 'నాకూ ఒక సొంత అపార్ట్‌మెంట్ ఉంది' అని మీ పిల్లలు గర్వంగా చెప్పుకునేలా ఈ ఇంటిని కాపాడుకోండి" అని మంత్రి కోరారు. గతంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి నగరానికి 30--40 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన విధానాలకు భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డునే పేదలకు ఇళ్లు నిర్మిస్తోందని మంత్రి అన్నారు. పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదల ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీలు, అమలు చేసిన పనులపై ప్రజలే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

# భారాస కు గట్టి కౌంటర్ ఇవ్వనున్న సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:**
తెలంగాణ రాజకీయం మరోసారి తీవ్ర రసవత్తరంగా మారింది. ప్రతిపక్ష భారాసను డిఫెన్స్ లోకి నెట్టేలా అధికార కాంగ్రెస్ పార్టీ సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. గులాబీ పార్టీకి తిరుగులేని కంచుకోటలుగా ఉన్న నియోజకవర్గాలను లక్ష్యంగా చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సమరశంఖం పూరించనున్నారు.. ఇందులో భాగంగా ఈ నెల 30న సిరిసిల్లలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల నల్గొండ జిల్లా నకరేకల్ సభలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. సెప్టెంబర్ ఆఖరులో సిరిసిల్లకు, ఆ తర్వాత అక్టోబర్లో సిద్ధిపేటకు వస్తానని బహిరంగ సవాల్ విసిరిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 30న సిరిసిల్ల సభ నిర్వహణకు కాంగ్రెస్ నాయకత్వం ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. భారాస అధినేత కేసీఆర్ చాన్నాళ్లుగా ప్రజాక్షేత్రానికి దూరంగా ఉంటున్న నేపథ్యంలో ఆ పార్టీలో అగ్ర నేతలు కేటీఆర్, హరీష్ రావు లపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల, హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి తీరుతామని సవాల్ విసురుతున్నారు. ఈ క్రమంలో నకిరేకల్ సభలో సీఎం చాలెంజ్ చేశారు. ఈ నెలాఖరుకు సిరిసిల్లకు వస్తానని ఆ తర్వతా సిద్ధిపేటపై దండయాత్ర చేస్తామని చాలెంజ్ విసిరారు. రాబోయే ఎన్నికలే టార్గెట్గా వ్యూహ రచన చేస్తున్న సీఎం.. రేవంత్ రెడ్డి ఉన్నంత కాలం భారాస అనే మొక్క తెలంగాణలో మళ్లీ మొలకెత్తదు అంటూ పదునైన మాటలతే రాజకీయాన్ని హీటెక్కిస్తున్నారు.

# ‘చాయ్ విత్ సైనా’ ద్వారా సస్టైనబుల్ మెన్స్ట్రువల్ హైజీన్‌పై అవగాహనకు ప్రముఖులు, వైద్యులు, మార్పు తీసుకువచ్చే నాయకుల సమిష్టి మద్దతు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 21 :**
సుహార్ధ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో “Chai with Saina -- A Cup of Tea. A Conversation. A Cause.” కార్యక్రమం హైదరాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖులు, వైద్యులు, జూ= నిపుణులు, పారిశ్రామికవేత్తలు, దాతలు, సామాజిక సేవా రంగ ప్రముఖులు, చేంజ్‌మేకర్లు హాజరై సస్టైనబుల్ మెన్స్ట్రువల్ హైజీన్, మహిళల ఆరోగ్యం, గౌరవం మరియు అవగాహనపై తమ మద్దతును తెలిపారు.

సుహార్ధ్ ఫౌండేషన్ యొక్క Mission 2030 --- 1 మిలియన్ నిరుపేద బాలికలు మరియు మహిళలకు సస్టైనబుల్ మెన్స్ట్రువల్ హైజీన్ ద్వారా సాధికారత కల్పించడం, అలాగే దేశవ్యాప్తంగా Period Povertyను నిర్మూలించే దిశగా పనిచేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.

ఈ సందర్భంగా Former World No. 1 Badminton Champion సైనా నెహ్వాల్ సుహార్ధ్ ఫౌండేషన్‌కు Social Ambassadorగా తన అనుబంధాన్ని కొనసాగించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సైనా నెహ్వాల్‌తో కలిసి దేశవ్యాప్తంగా బాలికలు మరియు మహిళల్లో రుతుక్రమ ఆరోగ్యం, పరిశుభ్రత, గౌరవం, అవగాహన మరియు అందుబాటుపై మరింత విస్తృతమైన చర్చలను తీసుకెళ్లాలని సుహార్ధ్ ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న సుహార్ధ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు హితేషి దత్తా, మెన్స్ట్రువల్ హైజీన్ మరియు ్రావతీఅశీస ్రాశీజవతీఎపై చేస్తున్న కృషికి Padwoman of Indiaగా గుర్తింపు పొందారు.

కార్యక్రమానికి జయేష్ రంజన్ గారు, నవాబ్ రౌనక్ యార్ ఖాన్ సాహెబ్, డా. జయంతి రెడ్డి గారు, డా. మంజుల అనగాని గారు, డా. శిల్పి రెడ్డి గారు, డా. వినీ బింద్రా గారు, ఎరయా ఫెర్టిలిటీకి చెందిన డా. ఐశ్వర్య గారు, డా. పృథ్వీ పెరుమ్ గారు, డా. శాలిని నారాయణ్ గారు, డా. నితిన్ చావ్లా గారు, గీతా భాస్కర్ గారు, శైలజ కోట గారు, సుమన్ TVకి చెందిన డా. నీలిమా ఆర్య గారు, సుధా జైన్ మరియు Bigg Boss 8 ఫేమ్ సోనియా యష్, తదితర CSR



నాయకులు, వైద్యులు, సామాజిక సేవా రంగ ప్రముఖులు మరియు చేంజ్‌మేకర్లు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యంగా అవగాహనతో పాటు అందుబాటుపై దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలికలకు ఆర్గానిక్ మెన్స్ట్రువల్ హైజీన్ ప్యాడ్స్‌తో పాటు సుహార్ధ్ రూపొందించిన Sustainable Menstrual Hygiene Awareness Booklets అందించారు. ఈ బుక్‌లెట్ల ద్వారా రుతుక్రమం, పరిశుభ్రత, పర్యావరణహితం, వ్యక్తిగత గౌరవం మరియు ్రాజూూ అవగాహన వంటి అంశాలపై బాలికలకు వయసుకు అనుగుణమైన అవగాహన కల్పించబడింది.

అలాగే ప్రముఖ వైద్య నిపుణులతో మహిళల ఆరోగ్యం, మెన్స్ట్రువల్ హెల్త్, ఎండోమెట్రియోసిస్, ఫెర్టిలిటీ, మెనోపాజ్, మెన్స్ట్రువల్ ప్రొడక్ట్స్ మరియు బాలికలకు చిన్న వయసు నుంచే సరైన అవగాహన అవసరం వంటి కీలక అంశాలపై చర్చలు నిర్వహించారు.

Chai with Sainaను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, దేశవ్యాప్తంగా Sustainable Menstrual Hygieఅవపై అవగాహన మరియు అందుబాటును పెంచే ఒక విస్తృతమైన సామాజిక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని సుహార్ధ్ ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకుంది.

Mission 1 Million by 2030.
1 మిలియన్ బాలికలు & మహిళలకు సాధికారత --- సస్టైనబుల్ మెన్స్ట్రువల్ హైజీన్ ద్వారా.
“One Cup. One Conversation. One Cause.’

# తెల్ల ముత్యాలు, వట్టివేరు, కురువేరుతో వైభవంగా స్నపన తిరుమంజనం
# దివ్య మాలల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారి అభిషేకం

**వేదమంత్ర ఘోషల నడుమ రంగనాయకుల మండపంలో ఆధ్యాత్మిక శోభ**



వేదమంత్ర ఘోషల నడుమ రంగనాయకుల మండపంలో ఆధ్యాత్మిక శోభ

తిరుమల, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 21: తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి సోమవారం స్నపన తిరుమంజనం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. తెల్ల ముత్యాలు, వట్టివేరు, కురువేరు, డ్రై ఫ్రూట్స్, గాజులు, వక్క ఆకులు తదితరాలతో రూపొందించిన విశేష మాలల మధ్య స్వామి, అమ్మవార్లు దివ్య అలంకారంలో భక్తులను అనుగ్రహించారు.

తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు అర్చకస్వాములు వేదమంత్రోచ్ఛారణల నడుమ వైఖానస ఆగమోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై ఆశీనులను చేసి రంగురంగుల పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

**పంచామృతాలతో పవిత్ర అభిషేకం**

ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు పాలు, పెరుగు, కొబ్బరినీళ్లు, తేనె, పసుపు, గంధంతో విశేష అభిషేకం చేశారు. శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో శాస్త్రోక్తంగా స్నపనం నిర్వహించారు.

**వేద ఘోషతో మార్మోగిన రంగనాయకుల మండపం**





స్నపన తిరుమంజనం సందర్భంగా టీటీడీ వేద పారాయణదారులు ఉపనిషత్ మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం తదితర పంచసూక్తాలను భక్తిభావంతో పారాయణం చేశారు. అభిషేకానంతరం తిరుమల పెద్ద జీయ్యంగార్, చిన్న జీయ్యంగార్లు వివిధ దివ్య పాశురాలను పఠించారు.

**సుగంధ పరిమళాల మధ్య దివ్య అలంకారం**

ఈ వేడుకలో భాగంగా తెల్ల ముత్యాలు, వట్టివేరు, కురువేరు, డ్రై ఫ్రూట్స్, గాజులు, వక్క ఆకులు, పసుపు రేకులు, రోజాలు, బటన్ చామంతి మాలలతో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. సుగంధ పరిమళాలు, పుష్పాల సౌరభం, వేదఘోషలు, భక్తిభావంతో రంగనాయకుల మండపం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# జీవితాన్ని లక్ష్యంతో జత కలుపు

డాక్టర్ గారి గది ప్రశాంతంగా ఉంది. తన భర్త ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ గారు ఏం చెప్తారో అని భార్య మనసులో ఆందోళనగా ఉంది. “మేము చేయగలిగిన అన్ని ప్రయత్నాలు చేసాము. మరో గంట సమయం తప్ప అతనికి ఇంకేం లేదు. తెలిసినవాళ్ల అందరినీ పిలిపించుకోండి” అని డాక్టర్ గారు చెప్పేసారు.

వెంటనే తన భర్త ఉన్న గదిలోకి వెళ్లి బాధలో మౌనంగానే అతన్ని చూస్తూ ఉంది. “అతనికి ఇక సమయం లేదు” అన్న విషయం ఆమె చూపులో అర్థమైన ఆ భర్త ఆలోచనల్లో పడ్డాడు.

“చిన్నప్పుడు పాఠశాలకు వెళ్లి, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని బాగా చదువుకొని ఉండాల్సింది. ఆ సమయంలో స్నేహితులంటూ, సరదాలంటూ తండ్రి చెప్పినా వినకుండా సమయాన్ని వృధా చేశాను. దానివల్ల చదువుపై పట్టు సాధించలేకపోయాను. బాగా చదువుకొని ఉంటే ఒక ఉన్నత స్థాయి ఉద్యోగం సంపాదించగలిగి ఉండేవాణ్ణి. ఇప్పుడు అలాంటి ఉద్యోగం సాధించాలన్నా కూడా చదవాల్సిన నా బాల్యాన్ని మళ్ళీ పొందలేను. నా పిల్లలను ఒక మంచి పాఠశాలలో చదివించడానికి అవసరమైన ఫీజులను కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నాను. రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడితే కానీ ఇల్లు నడవని పరిస్థితి ఏర్పడింది. చదువు వదిలేసి ఏ స్నేహితులంటూ తిరిగానో ఇప్పుడు వారు ఎవరూ కూడా నా కుటుంబాన్ని ఆదుకోవడానికి నా పక్కన లేరు. శ్రద్ధగా చదవాల్సిన సమయంలో సరదాలు అంటూ చదువును పక్కన పెట్టేశాను. ఇప్పుడు సరదాగా కుటుంబంతో గడపాల్సిన సమయంలో ఇల్లు నడపడానికి చెమటోడ్చాల్సి వస్తుంది. నా పిల్లలకు ఒక తండ్రిగా నేను అందించాల్సిన మంచి చదువు, మంచి బట్ట, రక్షణ ఇవన్నీ సరిపడినంతగా అందించలేకపోవడం నా నిర్లక్ష్యమే కదా” అంటూ తనలో తనే బాధపడుతున్నాడు.

“కానీ ఇప్పుడు చేసేది ఏమీ లేదు. ఇంకాసేపట్లో నా ఈ జీవితం ముగిసిపోతుంది కదా ఎలాగూ” అని మౌనంగా తన నిర్లక్ష్యానికి ప్రాయశ్చిత్తంగా తన కోసం ఇన్నాళ్లు పనిచేసిన ఆ గుండెని




కన్నీళ్లతో క్షమాపణ కోరుతున్నాడు.

ఇప్పుడు అతడు ఎంత బాధపడినా పోయిన కాలం తిరిగి రాదు, పోయే ప్రాణమూ ఆగదు.

ఈ సందర్భం “జుట్టు మొత్తం రాలిపోయిన తర్వాత దువ్వెన చేతిలోకి తీసుకున్నట్టుగా” ఉంది. అందుకే ఏ సమయంలో ఏ బాధ్యత నెరవేర్చాలో దానిని చక్కగా నిర్వర్తించాలి. ఒక వస్తువు పోతే మళ్ళీ కొనుక్కోగలవేమో కానీ జీవితం పూర్తయిపోతే మళ్లీ తిరిగి తెచ్చుకోలేము. పోయిన కాలాన్ని వెనక్కి తిప్పి, జీవితంలో చేసిన పొరపాట్లను, నిర్లక్ష్యాన్ని మళ్ళీ మార్చి సరి చేయలేము.

కాబట్టి చదువుకునే వయసు నుండే జీవితం పట్ల ఒక ప్రణాళిక ఉండాలి. మన పూర్తి జీవితాన్ని ఒక లక్ష్యానికి జత చేయాలి. ఆ లక్ష్యం కోసం అడుగులు వేస్తూ జీవితాన్ని సార్థకం చేయాలి. దారం తెగిన గాలిపటం ఏ లక్ష్యము లేకుండా ఎగిరినట్టు ఏదో తోచిన పని చేస్తూ సుమారు 60 లేదా 70 సంవత్సరాలు జీవితాన్ని వృధా చేయకూడదు.

“ఒకేలా ఆలోచిస్తూ, ఒకేలా పనిచేస్తూ ఒక 75 సంవత్సరాలు గడిపేసి దానికి “జీవితం” అని పేరు పెట్టుకోవద్దు” అని ప్రముఖ రచయిత రాబిన్ శర్మ గారి వాక్యం ఇక్కడ గుర్తు చేసుకోవాలి. అంటే మన ఆలోచనలో ఎప్పటికప్పుడు మదింపు చేసుకోవాలి, ఏది సరైనది, ఏది తప్పు అనే విచక్షనాత్మక ఆలోచన అలవర్చుకోవాలి.

మన జీవితంలో మనకంటూ ఒక లక్ష్యం ఉండాలి. పాఠశాల దశలో తరగతిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని, పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, సంబంధిత జ్ఞానం పట్ల మంచి పట్టు కలిగి ఉండాలి, నచ్చిన ఒక వృత్తిని ఎంచుకొని, దాన్ని సాధించే క్రమంలో నిపుణుల సలహాలతో ఒక ప్రణాళిక రచించాలి. ఎటువంటి నిరాశ నిస్పృహ లకు లోనవ్వకుండా, మన ప్రణాళిక ప్రకారం మనం అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు కష్టపడాలి,

అలా ఒక లక్ష్యం నిర్ధారించుకొని దానికోసం పనిచేయడం అనేది మన జీవితానికి ఒక విలువనిస్తుంది. మనల్ని గమనించే చుట్టూ ఉన్న పదిమందికి స్ఫూర్తినిస్తుంది.

చేసే వృత్తిలో ఒక నైపుణ్యతని ప్రదర్శించాలి. ఆ వృత్తిలో కూడా మరింత నేర్చుకునేందుకు, మరింత ఎదిగేందుకు ఉపయోగపడేలా మన ఆలోచన, ప్రవర్తన ఉండాలి.

చివరిగా ఒక్క మాట:
జీవితం అయిపోయే చివరి దశలో “నేను అలా చేసి ఉండకూడదు, ఇలా చేసి ఉండాల్సింది” అంటూ ఒక నిరాశ మన ఆలోచనలో ఉండకూడదు. “నేను అనుకున్న లక్ష్యం కోసం కష్టపడ్డాను, నేను అనుకున్నట్టుగా ఉండడానికి చేయవలసిన కృషి చేశాను. పదిమందిని నవ్వించగలిగాను, 10 మందికి స్ఫూర్తినివ్వగలిగాను” అంటూ ఒక సంతృప్తితో గుండెల మీద చేయి వేసుకునే క్షణాలు ఉండాలి. దానికోసం మన జీవితం మొదటి నుంచి ఒక ప్రణాళిక ప్రకారం ఒక లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉండాలి.

వీ. Jaya Krishna Reddy
M.S. (Counselling and Psychotherapy)
Motivational Speaker
Cell: 9640215541

# తెలంగాణ లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026కు ఘనంగా ఏర్పాట్లు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21**
: రాష్ట్రంలో ఈ ఏడాది డిసెంబర్ 11 నుండి 23 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026పోటీలనుఅత్యంతప్రతిష్ఠాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో పోటీల ఏర్పాట్లపై సచివాలయం లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను శాఖల వారీగా మంత్రి సమీక్షించారు. క్రీడా వేదికల సిద్ధత, మౌలిక సదుపాయాల కల్పన, క్రీడాకారుల వసతి, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలు, ఆహారం, పరిశుభ్రత, స్వాగత ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే యువ క్రీడాకారులకు తెలంగాణలో అత్యుత్తమ వసతులు



కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి క్రీడా వేదికలో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, పోటీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి జాతీయ స్థాయి పోటీలు తెలంగాణలోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మరిన్ని అవకాశాలను కల్పిస్తాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాలనుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తెలంగాణ ఆతిథ్యానికి, క్రీడా రంగంలో రాష్ట్ర ప్రతిష్ఠకు తగిన స్థాయిలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించేందుకు అధికారులు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో మంత్రి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండి సోని బాలదేవి, క్రీడా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల శ్రమదానం

**సర్దార్ పటేల్ కళాశాలపద్మారావ్‌నగర్, సికింద్రాబాద్**
హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,21.సర్దార్ పటేల్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలో 2026 సెప్టెంబర్ 18 నుండి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా విద్యార్థులు, విద్యార్థినులు చురుకుగా పాల్గొని, కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు, పరిసరాలను మెరుగుపరిచేందుకు సమిష్టిగా కృషి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత మరియు సమాజ సేవ పట్ల నిబద్ధత స్పష్టంగా ప్రతిబింబించింది.

ఈ కార్యక్రమంలో శ్రీ పి. హరినాథ్ రెడ్డి, అన్వర్ సాదత్ , డా. ఎన్. హేమలత, బాబు, రాజేశ్వర్, అలాగే ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పి. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ, శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టిన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రాంగణ పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని, ఇలాంటి సామాజిక



సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు.

అన్వర్ సాదత్ మాట్లాడుతూ, విద్యార్థులు చేపట్టే ఇలాంటి అర్థవంతమైన సామాజిక సేవా కార్యక్రమాలకు కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రోత్సాహం మరియు సహకారం అందిస్తుందని తెలిపారు.

డా. ఎన్. హేమలత ప్రిన్సిపాల్, విద్యార్థులు ప్రదర్శించిన ఉత్సాహభరితమైన పాల్గొనడం, సమిష్టికృషిమరియు టీమ్‌వర్క్‌ను అభినందించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ శ్రమదాన కార్యక్రమం ద్వారా పరిశుభ్రత, సమిష్టి కృషి మరియు సామాజిక బాధ్యత యొక్క ప్రాధాన్యతను





విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, కళాశాల ప్రాంగణాన్ని మరింత పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంలో దోహదపడింది.

# కారంపూడిలో ఘనంగా ఎన్‌ఎస్పి కాలనీలో మహా గణపతి శోభయాత్ర వేడుకలు

**, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21**
కారంపూడి పట్టణం లోని ఎన్‌ఎస్పీ కాలనీలోని స్వయంభు వినాయక ఆలయంలో 15వ మహాగణపతి శోభయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయం పక్కనే ఏర్పాటు చేసిన వేదికపై ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు భారీ అన్నదానం చేశారు. అన్నదానంలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. లడ్డూ వేలం లో రూ. 71000 తో కొత్రపాటి మురళి దక్కించుకున్నారు. అనంతరం కులం మతాలకతీతంగా, వినాయకుడి నిమజ్జనం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, నాయకుల ప్రోత్సాహంతో కార్యక్రమాన్ని ఎంత విజయవంతంగా నిర్వహించమన్నారు. ఆ మహాగణపతి ఆశీస్సులతో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎనిమిది రోజులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్పీ కాలనీ యూత్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



మంగళవారం,సెప్టెంబర్,22, 2026
www.trinetnews.com

## మహాగణపతిని దర్శించుకున్న శివ నరసింహన్ తంత్రి




**ఖైరతాబాద్, ట్రైనెట్ న్యూస్ 21:**
ఖైరతాబాద్ మహాగణపతిని ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ చైర్మన్, ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణులు శివ నరసింహన్‌తంత్రిదర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పండితులు ఆయనకు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహా వినాయకుని దర్శించుకోవడం మహాభాగ్యమన్నారు. మహాగణపతి ఆశీస్సులు ప్రతి ఒకరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలనికోరారు.

## విద్యతో పాటు విలువలు బాధ్యత అవసరం
## -హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు**






**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:**
విద్యతో పాటు విలువలు బాధ్యత అవసరమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో ఎడ్వాంటా డిగ్రీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రాడ్యుయేషన్ అనేది విద్యార్థుల జీవితంలో ఒక ఒక దశ పూర్తయిందని మాత్రమే కాకుండా కొత్త బాధ్యతలు అవకాశాలకు నాంది అని తెలిపారు. డిగ్రీ పట్టా పొందిన విద్యార్థులు తమ విద్యను సమాజానికి ఉపయోగపడేలా వినియోగించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ, విద్యార్థులు అవకాశాలను సృష్టించుకునే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. డిగ్రీతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతికతపై అవగాహన, నిర్ణయాలు తీసుకుని నైపుణ్యం నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ అనురాధ, కళాశాల డైరెక్టర్ చాందిని చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మికి ఘన సన్మానం




**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:**
రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం సాయి రెడ్డిగూడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సన్మానం.. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న భాగ్యలక్ష్మి టీచర్‌ను మహిళలు, టీ ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి భాగ్యలక్ష్మి టీచర్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఆమె ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు.
పాఠశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధే గ్రామ అభివృద్ధికి పునాది అని కార్యక్రమంలో పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామస్థులు తమ సహకారాన్ని కొనసాగించాలని కోరారు.
భాగ్యలక్ష్మి టీచర్‌కు లభించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాయి రెడ్డిగూడ గ్రామానికి, పాఠశాలకు, విద్యార్థులకు గర్వకారణమని తెలిపారు.
కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, టీ ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొని భాగ్యలక్ష్మి టీచర్‌కు అభినందనలు తెలిపారు.







## ఆకట్టుకున్న నృత్య పుష్పాంజలి
## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సంప్రదాయ నృత్యాల వైభవం

**భావితరాలకు నృత్య కళలను అందించడమే లక్ష్యం: నాగేంద్ర యాదవ్**










**ట్రైనెట్ న్యూస్:** స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తి, సంగీతం, నృత్యం మేళవించిన సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో "స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామికి నృత్య పుష్పాంజలి" పేరిట స్వర్ణగిరి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
శ్రీ వెంకటేశ్వర స్వామికి కళారూపంలో భక్తి పుష్పాలను సమర్పించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు నృత్య కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయ నృత్య రీతులు, భక్తిరస ప్రధానమైన ప్రదర్శనలు,లయబద్ధమైనఅడుగులు,హావభావాలతో కళాకారులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం మధ్య సాగిన నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా అలరించాయి.
ఈ సందర్భంగా వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ అధ్యక్షుడు నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ, భారతీయ సాంప్రదాయ కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ముఖ్యంగా శాస్త్రీయ సంగీతం, నృత్య కళలను ప్రోత్సహించడంతో పాటు వాటి ప్రాముఖ్యతను భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సంప్రదాయ నృత్య కళలు కనుమరుగుకాకుండావాటినిపరిరక్షించి, యువతలో ఆసక్తిని పెంపొందించేందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని నాగేంద్ర యాదవ్ తెలిపారు. చిన్నారులు, యువ కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వేదికలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కళాకారులను ప్రోత్సహించడం ద్వారా భారతీయ సంస్కృతి, కళా వారసత్వాన్ని మరింతగా విస్తరించవచ్చని పేర్కొన్నారు.
ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలుగానే కాకుండా సంగీతం, నృత్యం వంటి సంప్రదాయ కళలకు నిలయాలుగా కూడా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. దేవాలయాల వేదికగా ఇటువంటి నృత్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా కళలకు ఆధ్యాత్మికతను జోడించడంతో పాటు యువతకు సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు.
రానున్న రోజుల్లో వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సాంస్కృతిక, సంగీత, నృత్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు నాగేంద్ర యాదవ్ వెల్లడించారు. ప్రతిభావంతులైన కళాకారులకు అవకాశాలు కల్పిస్తూ, నృత్య గురువులకు తగిన గౌరవం అందించేలా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.
కార్యక్రమంలో కళాకారులు ప్రదర్శించిన పలు నృత్యాంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తి గీతాలకు అనుగుణంగా సాగిన నృత్య ప్రదర్శనలు, కళాకారుల హావభావాలు, లయబద్ధమైన కదలికలు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకున్నాయి. ప్రతి ప్రదర్శనలోనూ సంప్రదాయం, భక్తి, కళాత్మకత ప్రతిబింబించడంతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.
అనంతరం నృత్య కళలను బోధిస్తూ కళా రంగానికి సేవలందిస్తున్న నృత్య గురువులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. శాలువాలు, జ్ఞాపికలతో వారిని సత్కరించి వారి సేవలను అభినందించారు. కళలను నేర్పే గురువుల కృషి వల్లనే సంప్రదాయ నృత్య రూపాలు తరతరాలకు కొనసాగుతున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ దివ్య లక్ష్మి పాల్గొని కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. కళాకారులు, నృత్య గురువులు, భక్తులు, కళాభిమానులు పాల్గొనడంతో స్వర్ణగిరి ఆలయ ప్రాంగణం సాంస్కృతిక శోభను సంతరించుకుంది. భక్తి, కళ, సంప్రదాయాల సమ్మేళనంగా నిర్వహించిన "నృత్య పుష్పాంజలి" కార్యక్రమం ప్రేక్షకుల మన్ననలు పొందింది.

## భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి రుద్రాభిషేకం,గణపతి సూక్త అర్చనలు
## మహా గణపతికి రూ.1,116 ధనమాల సమర్పణ



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయంలో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలుభక్తిశ్రద్ధలతోకొనసాగుతున్నాయి.
ఉత్సవాల్లో భాగంగా సోమవారం విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో రుద్ర నమక చమకాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామివారికి గణపతి సూక్త మంత్రోచ్చారణల మధ్య అభిషేకం, అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు.పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా పొన్నగంటి గోపమ్మ విఘ్నేశ్వర స్వామివారికి రూ.1,116 (వెయ్యి నూట పదహారురూపాయలు)ధనమాలసమర్పించారు.
అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన, ఋషి, విజయశ్రీ, సాయిని రవీందర్ రావు, పద్మ, కోడం రమేష్, జ్యోతి, సౌమ్య, పెండ్యాల రవీందర్, సులోచన, అనిల్, అంబాల నాగరాజు, పొన్నగంటి గోపమ్మ, అంబాల మహేందర్‌తో పాటు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136